ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	587.40 (305.7464)	2,73,762	2,73,762
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	643.77 (4.14)	9,727	17,000
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	169.289 (37.3665)	3,01,031	3,09,320

చికెన్ ధరలు | లైవ్ : రూ.120 | డ్రెస్ : రూ.200 | స్కిన్‌లెస్ : రూ.220



స్థానిక ఎన్నికలకు రెడీ

- బీసీ రిజర్వేషన్ల జీవో విడుదలతో అంతటా ఎన్నికల వాతావరణం
- నేడు కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సమావేశం
- నేటి సాయంత్రానికి స్థానాల వారీగా రిజర్వేషన్ల వెల్లడి!
- నేడో, రేపో ఎన్నికల షెడ్యూల్ వస్తుందనే అంచనా

ఏడాదిన్నర కాలంగా వేర్వేరు కారణాలతో వాయిదాపడుతూ వస్తున్న స్థానిక ఎన్నికలకు రంగం సిద్ధమైంది. కాంగ్రెస్ గడిచిన అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పలు కసరత్తుల అనంతరం స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం శుక్రవారం జీవో 9ని విడుదల చేసింది. దీంతో ఎన్నికలకు ప్రధాన అడ్డంకి తొలగింది.

- (ఆంధ్రజ్యోతిప్రతినిధి,నల్లగొండ)

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై ఇప్పటికే ఉమ్మడి జిల్లాల అధికార యంత్రాంగం సమాయత్తమవగా, శనివారం రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ, కలెక్టర్లతో సమావేశం కానున్నారు. ఈ సమావేశం పూర్తయ్యేలోగా జీవో 9 మేరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు కేటాయించాల్సిన రిజర్వేషన్లను సూచిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మరో జీవో జారీ చేయనుంది. అదేవిధంగా సమావేశం అనంతరం కలెక్టర్లు శనివారం సాయంత్రానికి జిల్లాలో కేటాయించిన రిజర్వేషన్ల వివరాలను ప్రకటిస్తారని అంచనావేస్తున్నారు. ఈ ప్రక్రియలు ముగిసిన అనంతరం ఏ క్షణమైనా రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉంది.

69 శాతానికి చేరనున్న రిజర్వేషన్లు

బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇస్తూ జీవో విడుదలవడంతో రాష్ట్రంలో స్థాని క సంస్థల్లో రిజర్వేషన్ల కోటా...

మిగతా 7వ పేజీలో..

నిరుపేదలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ఫలాలు నిరుపేదలకు అందే సమయం ఆసన్నమైంది. రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గంలోని తేలకంటిగూడెంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తయిన ఆరు కుటుంబాల సామూహిక గృహప్రవేశ కార్యక్రమం 27న నిర్వహించనున్నారు. దీంతో జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులకు అందజేసే కార్యక్రమం లాంఛనంగా ప్రారంభంకానుంది. ఈ కార్యక్రమానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హాజరవుతున్నారు.

- (ఆంధ్రజ్యోతిప్రతినిధి,నల్లగొండ)

ప్రగతి ఫలాలు అందే వేళ



తేలకంటిగూడెంలో గృహప్రవేశానికి సిద్ధమైన ఇందిరమ్మ ఇల్లు

గత ప్రభుత్వం అసంపూర్తిగా నిర్మించి వదిలేసిన డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేసే కార్యక్రమం సైతం సాముహిక గృహప్రవేశం అనంతరం మంత్రి వెంకట్‌రెడ్డి ప్రారంభించనున్నారు. నల్లగొండ నియోజకవర్గంలోని అన్నారెడ్డిగూడెంలోని 75 డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల తాళాలు లబ్ధిదారులకు అందజేయనున్నారు. రాజకీయవివక్షకు తావులేకుండా గత ప్రభుత్వ హయాంలో లక్కీడ్రా ద్వారా ఎంపికచేసిన వారికే వీటిని కేటాయిస్తుండడంతో లబ్ధిదారుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. వీటితో పాటు ఇంటర్ నమానస్థాయిలోనే ఆధునిక సాంకేతిక విద్యను విద్యార్థులకు అందించడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో జిల్లా కేంద్రంలో నిర్మించిన అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ (ఏటీసీ)ను సైతం 27న మంత్రి ప్రారంభించనున్నారు. ఇలా మూడు కీలక పథకాలు జిల్లాలో ప్రారంభిస్తుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలు ప్రారంభించనున్న మంత్రి కోమటిరెడ్డి
- నేడు తేలకంటిగూడెంలో సామూహిక ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు
- రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారులకు డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు
- రూ.35కోట్లతో నిర్మించిన ఏటీసీ కేంద్రం ప్రారంభోత్సవం నేడు

గుడిసెవాసులకు నెరవేరిన సొంతింటి కల

నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని కనగల్ మండలం తేలకంటిగూడెంలో నిరుపేదలకు 107 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి. ఈ గ్రామంలో ఇళ్లులేని నిరుపేదలకు 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రస్తుత మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇందిరమ్మ ఇళ్లు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఆ తరువాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇళ్లను మంజూరు చేశారు. అందులో వడ్డెరకాలనీకి చెందిన డేరా ఇళ్లల్లో నివాసం ఉంటున్న 35 మంది ఉన్నారు. వారు ఉంటున్నచోటే ఇళ్లు నిర్మించుకునేందుకు అనుమతి ఇవ్వడంతో అక్కడ కాలనీ నిర్మాణం దాదాపు పూర్తయింది. గ్రామంలో మిగిలిన 72 ఇళ్ల నిర్మాణాలను లబ్ధిదారులు నిర్మించుకుంటున్నారు. వీటిలో ఆరు ఇళ్ల నిర్మాణాలు పూర్తికావడంతో 27న సామూహిక గృహప్రవేశాలకు మంత్రి వెంకట్‌రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి హాజరవుతున్నారు. మంత్రి హామీ మేరకు ఇళ్లు మంజూరు చేయడంతో నిర్మాణాలను పూర్తిచేసుకున్నామని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పాత లబ్ధిదారులకే డబుల్ ఇళ్లు

పేదలకు పథకాలు అందించే విషయంలో రాజకీయ వివక్ష ఉండదని, పేదలు ఎవరైనా రాజకీయాలకు అతీతంగా లబ్ధి చేకూరుస్తామని పదేపదే ప్రకటించిన మంత్రి వెంకట్‌రెడ్డి దాన్ని ఆచరణలోనూ చేసి చూపించారు. నల్లగొండ మండలంలోని అన్నారెడ్డిగూడెంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 75 డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరవగా, వాటి నిర్మాణం పాక్షికంగా పెండింగ్‌లో ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయి కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో పాటు, డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల పథకాన్ని రద్దుచేసి ఆ స్థానంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశపెట్టింది. అయితే అప్పటికే దాదాపు 80శాతం వరకు పూర్తయిన డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లనీ పూర్తిచేసి లబ్ధిదారులకు అందించాలని నిర్ణయించారు. అన్నారెడ్డిగూడెంలోని 75 ఇళ్లను ఇటీవల అన్ని సదుపాయాలతో పూర్తిచేశారు. ఎన్నికలకు ముందే ఈ ఇళ్ల నిర్మాణం అసంపూర్తిగా ఉండటంతోపాటు, మౌలిక వసతులు...

- మిగతా 8వ పేజీలో...

ఎన్నికలను సక్రమంగా నిర్వహించాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ (కలెక్టరేట్), సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలను సవ్యంగా, శాస్త్రీయ పద్ధతిలో సక్రమంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో గ్రామపంచాయతీ ఎన్నికల స్టేజ్-1, స్టేజ్-2 రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణలో ఆమె మాట్లాడారు. ఎన్నికల్లో సొంత నిర్ణయాలు తీసుకోవద్దని, రాజ్యాంగబద్ధంగా నిర్వహించే ఎన్నికల్లో తప్పులు జరిగితే చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయినప్పటి నుంచి ప్రతీ ఉద్యోగి ఎన్నికల సంఘం నియంత్రణలో పనిచేయాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల సంఘం జారీచేసిన హ్యాండ్ బుక్ ఆధారంగా నియమ, నిబంధనలను తెలుసుకోవాలన్నారు. ఎక్కడా రీపోలింగ్ లేకుండా చూడాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్యను ఆదేశించారు. ఓటింగ్ కంపార్ట్‌మెంట్ ఏర్పాటులో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల విధులకు నియమించే ఉద్యోగులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలన్నారు. సమావేశంలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, గృహనిర్మాణశాఖ పీడీ రాజ్‌కుమార్, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ రమేష్, మాస్టర్ ట్రైనర్ బాలు, పాల్గొన్నారు.



చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్ర పవార్

భూ పోరాటానికి నాంది పలికిన ఐలమ్మ

(ఆంధ్రజ్యోతి, నల్లగొండ టౌన్): తొలి భూపోరాటానికి నాందిపలికిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని నాగర్జునసాగర్‌రోడ్డులో ఉన్న ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో చాకలి ఐలమ్మ కీలక పాత్ర పోషించారని అన్నారు. కార్యక్రమంలో ఎస్పీ శరత్‌చంద్ర పవార్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్, ఇన్‌చార్జి డీఆర్వో వై.అశోక్‌రెడ్డి, గృహనిర్మాణశాఖ పీడీ రాజ్‌కుమార్, బీసీ సంఘాల ప్రతినిధులు కొండూరు సత్యనారాయణ, రామరాజు, పాల్గొన్నారు.

నోడల్ అధికారులు కీలకంగా పనిచేయాలి

ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్

నల్లగొండ (కలెక్టరేట్), సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీ ఎన్నికల్లో తప్పులు దొర్లకుండా నోడల్ అధికారులు కీలకంగా పనిచేయాలని స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్ అన్నారు. శుక్రవారం తన ఛాంబర్‌లో పంచాయతీ ఎన్నికల నోడల్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలను తేలికగా తీసుకోవద్దని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పక్కాగా అమలు చేయాలన్నారు. బ్యాలెట్ పేపర్ల ముద్రణ, ట్రాన్స్‌పోర్టు, ఎన్నికల వ్యయ నిర్వహణ, తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికలకు నోడల్ అధికారుల నియామకం

గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి నోడల్ అధికారులను కలెక్టర్ ఇలా త్రిపాఠి నియమించారు. మ్యాన్ పవర్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారిగా డీఈవో భిక్షపతి, బ్యాలెట్ బాక్సుల నిర్వహణ అధికారిగా సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీ సుజాత, ట్రాన్స్‌పోర్ట్ మేనేజ్‌మెంట్ అధికారిగా జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారి లావణ్య, ట్రైనింగ్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారిగా గృహనిర్మాణ శాఖపీడీ రాజ్‌కుమార్‌ను నియమించారు. అదేవిధంగా మెటీరియల్ మేనేజ్‌మెంట్ అధికారిగా డీఆర్డీవో శేఖర్‌రెడ్డి, ఎన్నికల ప్రవర్తన నియమావళి, ఎన్నికల నిర్వహణ అధికారిగా నల్లగొండ సీపీవో వై.అశోక్‌రెడ్డి, ఎన్నికల వ్యయ నిర్వహణ అధికారిగా డీసీవో పత్యానాయక్, ఎన్నికల పరిశీలకుల అధికారిగా జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ జి.వి.రమేష్‌ను నియమించారు. బ్యాలెట్ పత్రాల అధికారిగా జేడీఏ శ్రవణ్‌కుమార్, మీడియా కమ్యూనికేషన్ నోడల్ అధికారిగా డీపీఆర్వో వెంకటేశ్వర్లు, హెల్ప్‌లైన్ కంప్లైంట్స్ అధికారిగా జడ్పీ సీఈవో శ్రీనివాసరావు, నివేదికల నోడల్ అధికారిగా డీపీవో కార్యాలయ ఏవో ఎస్.కృష్ణను నియమించారు.

ఎక్సైజ్‌శాఖకు దరఖాస్తుల బోణీ

రామగిరి, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): మద్యం టెండర్లకు శుక్రవారం నోటిఫికేషన్ విడుదల కాగా, దరఖాస్తుల ప్రక్రియ కూడా ప్రారంభమైంది. జిల్లాలో 154 మద్యం దుకాణాలు ఉండగా, మిర్యాలగూడ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 45వ నెంబర్ దుకాణానికి అదే ప్రాంతానికి చెందిన ఒకరు దరఖాస్తుచేశారు. శుక్రవారం మంచి రోజు కావడంతో దరఖాస్తు చేసినట్లు తెలిసింది.

ఐదుగురికి హెడ్‌కానిస్టేబుళ్లుగా పదోన్నతి



పదోన్నతి పొందిన హెడ్‌కానిస్టేబుళ్లతో ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నల్లగొండ క్రైం, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగంలో పనిచేస్తున్న ఐదుగురు కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి లభించింది. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో వారికి ఎస్పీ శరత్‌చంద్ర పవార్ పట్టీలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పదోన్నతి పొందిన హెడ్‌కానిస్టేబుళ్లు బాధ్యతగా విధులు నిర్వహించాలని, క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, ఆర్ఐలు సంతోష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఏఎమ్మార్పీ డీఈగా మహేష్‌కుమార్



నల్లగొండ, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్ట్ (ఏఎమ్మార్పీ) ఇరిగేషన్ డివిజన్-6 డీఈగా ఎస్.మహేష్‌కుమార్ శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. గతంలో పెండ్లిపాకల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేసిన ఆయన పదోన్నతిపై డీఈగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఉద్యోగలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

అభిప్రాయాలు తీసుకోకుండా భూసేకరణ తగదు

నల్లగొండ రూరల్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): రైతుల అభిప్రాయాలు తీసుకోకుండా, గ్రామ సభలు నిర్వహించకుండా భూసేకరణ ఎలా చేస్తారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య ప్రశ్నించారు. శుక్రవారం స్థానిక దొడ్డికొమరయ్య భవనంలో జరిగిన సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. బలవంతంగా భూములను తీసుకోవాలని ప్రయత్నం చేస్తే రైతుల నుంచి ప్రతిఘటనలు తప్పవని, ఇప్పటికైన స్పష్టమైన విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేవలం కొద్దిమంది పెద్దల కోసం సామాన్య, చిన్న రైతుల జీవితాలను దెబ్బతీసే వైఖరిని మానుకోవాలని, అందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బొజ్జ వెంకన్న, సరోజ, మారయ్య, రాములు, తదితరులు పాల్గొన్నారు.

దసరా నుంచి ఫ్లైఓవర్ నిర్మాణ పనులు

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మంత్రి వెంకట్‌రెడ్డికి ఫ్లైఓవర్ వివరాలను వివరిస్తున్న అధికారులు, చిత్రంలో బీఎల్ఆర్

మిర్యాలగూడ, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): మిర్యాలగూడ పట్టణంలోని నందిపాడు చౌరస్తా వద్ద అద్దంకి-నార్కట్‌పల్లి రహదారిపై నిర్మించనున్న ఫ్లైఓవర్ పనులను దసరా నుంచి ప్రారంభించనున్నట్టు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు. హైదరాబాద్ క్యాంప్ కార్యాలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శుక్రవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే బీఎల్ఆర్ పాల్గొన్నారు. నందిపాడు చౌరస్తా వద్ద నిర్మించనున్న ఫ్లైఓవర్ పనులకు సన్నాహాలు పూర్తిచేసినట్టు అధికారులు మంత్రికి వివరించారని తెలిపారు. దీంతో యుద్ధప్రాతిపదికన పనులు పూర్తిచేయాలని, విజయదశమి రోజున పనులు ప్రారంభించాలని మంత్రి ఆదేశించినట్లు ఎమ్మెల్యే బీఎల్ఆర్ తెలిపారు.

కళ్ల రక్షణకు జాగ్రత్తలు తీసుకోవాలి

డీఎంహెచ్‌వో శ్రీనివాస్



వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో శ్రీనివాస్

మర్రిగూడ, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): కళ్ల రక్షణకు జాగ్రత్తలు తీసుకోవాలని డీఎంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్వస్థ్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ ద్వారా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన తనిఖీచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కిడ్నీ, డయాలసిస్ రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. మొత్తం 358 మందికి కంటి పరీక్షలు చేసి 250 మందికి శుక్లాలు ఉన్నట్టు వైద్యులు గుర్తించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో కల్యాణ్ చక్రవర్తి, సూపరింటెండెంట్ శంకర్ నాయక్, పీహెచ్‌సీ వైద్యాధికారి శాలిని, దీపక్, తదితరులు పాల్గొన్నారు.

భగవంతుడి నామస్మరణతో మానసిక వికాసం

రామగిరి, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): భగవంతుడి నామస్మరణతో మానసిక వికాసం కలుగుతుందని విశ్వ హిందూ పరిషత్ మాతృశక్తి ప్రాంత దుర్గావాహిని సంయోజక్ వాణి సక్కుబాయి అన్నారు. శుక్రవారం విశ్వ హిందూ పరిషత్ మాతృశక్తి దుర్గావాహిని ఆధ్వర్యంలో పట్టణంలో నిర్వహించిన దుర్గాష్టమి మహోత్సవాల్లో ఆమె మాట్లాడారు. ఆర్ఎస్ఎస్ ఏర్పడి దసరా నాటికి వందేళ్లు పూర్తవుతుందన్నారు. దేశం ధర్మం కోసం ఏర్పడిన ఆర్ఎస్ఎస్ ఎంతోమంది స్వయం సేవకులను తయారు చేసిందన్నారు. ఈ వందేళ్లలో ఎంతోమంది ప్రాణాలు పోగొట్టుకున్నారని, వారిని స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కనుమరుగవుతున్న హిందూ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మన చుట్టూ ఉండే ప్రకృతిని కాపాడితే భవిష్యత్ తరాలకు మంచి జీవితాన్ని ఇచ్చినవారమవుతామని అన్నారు. కార్యక్రమంలో గైనకాలజిస్ట్ కట్ట జ్యోతి, విభాగ్ సంయోజిక బద్దె సత్యవతి, గంజి కల్పన, గుర్రం ధనలక్ష్మి, నిర్మల, పూర్ణకాళి కావ్య, రాయల కృష్ణయ్య, చిలుకూరి గోవర్ధన్, జూకూరి సంపత్‌వర్మ, పచ్చల వంశీ, తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల వేతనాలు చెల్లించాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నాలో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ

నల్లగొండ(కలెక్టరేట్), సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సమ్మె నిర్వహిస్తామని హెచ్చరించారు. శుక్రవారం కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. పండుగలు వస్తున్నాయని, ఇప్పటికే మూడు నెలల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, అక్టోబరు నెల కూడా వస్తోందని, వెంటనే ప్రభుత్వం వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వస్తే కార్మికుల వేతనాలు పెంచుతామని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేస్తామని గతంలో కాంగ్రెస్ నాయకులు హామీలు ఇచ్చి విస్మరించారని, పోరాడితేనే పెండింగ్ వేతనాలు ఇచ్చే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. దసరా, దీపావళి పండుగకు కార్మిక కుటుంబాలు పస్తులతో ఉండాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. సెలవుల పేరుతో కోత పెట్టకుండా పూర్తిస్థాయి వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న డీపీవో వెంకయ్య అక్కడికి చేరుకొని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, అంజయ్య, పగిడిమరి సర్వయ్య, ఎండి.జహీర్, అరుణ, సైదులు, జానయ్య, నరసయ్య, అలివేలు, సైదులు, యాదయ్య, పాల్గొన్నారు.

మహాలక్ష్మీ నమోస్తుతే...

కరెన్సీ నోట్లతో విశేషాలంకరణ

దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా అమ్మవారిని ప్రీతికరమైన శుక్రవారం మహాలక్ష్మీదేవిగా అలంకరించారు. దుర్గాదేవి మండపాల్లో, అమ్మవారి ఆలయాల్లో ఉదయం నుంచే ప్రత్యేక పూజలు, అలంకరణలు, కుంకుమ పూజలు నిర్వహించారు. పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. రూ.లక్షల విలువైన కరెన్సీ నోట్లతో మండపాన్ని, అమ్మవారిని అలంకరించారు. పలుచోట్ల అన్నదానాలు చేపట్టారు.



మఠంపల్లిలో జైదుర్గాభవానీ కమిటీ ఆధ్వర్యంలో రూ.2 లక్షల కరెన్సీతో అలంకరణ



చింతలపాలెంలో కరెన్సీ నోట్లతో అమ్మవారి అలంకరణ



వేములపల్లి మండల కేంద్రంలో మహాలక్ష్మీ అవతారంలో అమ్మవారి అలంకరణ



యాదగిరిగుట్టపై ఉన్న శివాలయంలో మహాలక్ష్మీదేవిగా అమ్మవారు



దేవరకొండ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారి చెంత ఉంచిన కరెన్సీ కట్టలు

ఇరుకైన రహదారితో అవస్థలు

» ఇరుకుగా హుజూర్‌నగర్-దాచేపల్లి రహదారి » నిత్యం రద్దీతో తరుచూ ప్రమాదాలు
» మట్టపల్లి వద్ద వంతెనతో పెరిగిన రాకపోకలు



అదుపు తప్పి పడిపోయిన లారీ(ఫైల్)

ఉభయ తెలుగు రాష్ట్రాలకు అనుసంధానంగా ఉన్న హుజూర్‌నగర్-దాచేపల్లి రహదారి ప్రమాదాలు నిత్యకృత్యమయ్యాయి. వాహనాల రద్దీ పెరగడం, రహదారి ఇరుకుగా మారడంతో వాహనదారులకు ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం పెద్దసంఖ్యలో వాహనాలు ఇరురాష్ట్రాల మధ్య రాకపోకలు సాగిస్తుండడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. రహదారిని విస్తరిస్తే ప్రమాదాలు నివారించవచ్చంటున్నారు.

(ఆంధ్రజ్యోతి-మఠంపల్లి)

సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ నుంచి మఠంపల్లి మీదుగా మట్టపల్లి నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లా దాచేపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మించారు. ఈ రహదారిని నార్కట్‌పల్లి-అద్దంకి రహదారికి అనుసంధానించారు. ఈ రహదారిపై తెలుగు రాష్ట్రాల సరిహద్దులోని మఠంపల్లి మండలం మట్టపల్లి వద్ద కృష్ణానదిపై రూ.50కోట్లతో హైలెవల్ వంతెనను నిర్మించారు. అయితే రాష్ట్రంలో పేరొందిన సిమెంట్ పరిశ్రమలతో పాటు మట్టపల్లి శ్రీలక్ష్మీనృసింహస్వామి క్షేత్రం ఉండటంతో నిత్యంపెద్దసంఖ్యలో లారీలు, కార్లు, టిప్పర్లు రాకపోకలు సాగిస్తుంటాయి. అయితే రహదారి ఇరుకుగా మారడం వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉండటంతో వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.

విస్తరిస్తేనే ప్రమాదాల నివారణ

తెలుగు రాష్ట్రాల మధ్య సంబంధబాంధవ్యాలు ఎక్కువగా ఉండటంతో పాటు పత్తి, మిరప పంటల వాణిజ్యవ్యాపార సంబంధాలతో గుంటూరు, ప్రకాశం జిల్లాలకు ప్రజల రాకపోకలు విపరీతంగా పెరిగాయి. దీంతో వాహనాల రద్దీ ఏర్పడి తరుచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో స్థానిక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రభుత్వం హుజూర్‌నగర్ నుంచి మట్టపల్లి క్షేత్రం వరకు ఉన్న 25 కిలోమీటర్ల రోడ్డును రద్దీకి తగ్గట్టు నాలుగులేన్లుగా విస్తరిస్తే ప్రమాదాలు నివారించవచ్చని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

నాలుగు లేన్లుగా మార్చాలి



తెలుగు రాష్ట్రాలను కలుపుతూ కృష్ణానదిపై మట్టపల్లి వద్ద నిర్మించిన వంతెనతో రాకపోకలు భారీగా పెరిగాయి. డబుల్ రోడ్డుపై ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇరురాష్ట్రాల ప్రభుత్వాలు స్పందించి నాలుగులేన్లుగా రహదారిని విస్తరించేందుకు చర్యలు చేపట్టాలి.

- మాలోతు సక్కునాయక్, మండల వాసి

ప్రభుత్వాలు దృష్టి సారించాలి



హుజూర్‌నగర్ నుంచి దాచేపల్లి వరకు ఉన్న డబుల్ రోడ్డును నాలుగు లేన్లుగా విస్తరించాలి.నిత్యం రద్దీగా ఉండే ఈ అంత రాష్ట్ర రహదారిపై ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలి. మట్టపల్లి వద్ద వంతెన నిర్మాణంతో రాకపోకలు పెరిగాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు రోడ్డును విస్తరింపజేయాలి.

- ధీరావత్ నవీన్‌నాయక్

సామాజిక న్యాయం కాంగ్రెస్ మూల సిద్ధాంతం

హుజూర్‌నగర్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): సామాజిక న్యాయం కాంగ్రెస్ మూల సిద్ధాంతమని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా శుక్రవారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలం బూరుగడ్డలో ఆమె విగ్రహాన్ని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42శాతం రాజకీయ రిజర్వేషన్లు, విద్య, ఉద్యోగ అవకాశాలు అమలు చేస్తామని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశ చరిత్రలో మొదటిసారిగా తెలంగాణ ప్రభుత్వంలో తాను చైర్మన్‌గా ఉన్న కమిటీ ద్వారా రాష్ట్రంలోని 3.70కోట్ల మందిని ఇంటింటి సర్వే నిర్వహించి బీసీ కులగణన చేసిందన్నారు. రాష్ట్రంలో 56శాతం బీసీలు ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ రిజర్వేషన్లు 42శాతం అమలుచేసి శాసనసభలో బిల్లు ఆమోదించి ప్రభుత్వ చిత్తశుద్ధిని చాటి చెప్పిందన్నారు. బీసీ రిజర్వేషన్లపై చట్టం చేసిన ఘనత కాంగ్రెస్‌నన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఏవిధంగా చట్టం చేశామో అలాగే బీసీలకు చట్టం చేసి ముందుకు వెళ్తున్నామన్నారు. సామాజిక న్యాయానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో జనరల్ ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాల్లో అట్టడుగు వర్గాలకు పోటీ చేసేందుకు అవకాశం కల్పించామన్నారు. జనరల్ స్థానంలో బీసీల్లోని రజకులకు మండల స్థాయి పదవులు అందించామన్నారు.



బూరుగడ్డలో ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించి, మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

బీసీలకు కాంగ్రెస్ వెన్నుదన్ను


కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు ఆమోదించాలని, రాజకీయంగా కాకుండా సామాజికంగా బీసీలకు కాంగ్రెస్ వెన్నుదన్నుగా ఉంటుందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు. రాజకీయంగా బీసీలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలు సాధించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌లోని కోఠి ఉమెన్స్ యూనివర్సిటీకి ఐలమ్మ పేరు పెట్టి ఆ యూనివర్సిటీ ప్రాధాన్యాన్ని పెంచి మౌలిక వసతుల కల్పనకు, అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తోందన్నారు. ఐలమ్మ యూనివర్సిటీని దేశంలోనే ఆదర్శంగా నిలిపేందుకు ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు, కమిషనర్ శ్రీనివాసరెడ్డి, తన్నీరు మల్లికార్జున్‌రావు, మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాసు, యరగాని నాగన్నగౌడ్, దొంగరి వెంకటేశ్వర్లు, సాముల శివారెడ్డి, దొంతగాని శ్రీనివాసు, హరిబాబు చౌదరి, అమర్నాథ్‌రెడ్డి, ఈడ్పుగంటి సుబ్బారావు, అజీజ్‌పాషా, అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, చలసాని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పాతకక్షల నేపథ్యంలో వ్యక్తి

దారుణహత్య

సూర్యాపేటరూరల్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లాకేంద్రంలో శుక్రవారం రాత్రి పాతకక్షల నేపథ్యంలో ఓ వ్యక్తి హత్యకు గురయ్యాడు. స్థానిక రాజీవ్‌నగర్‌కు చెందిన సారగండ్ల శివ(28)ను పట్టణానికి చెందిన ముగ్గురు కుసుమవారి గూడెం వద్ద వైన్స్ ఎదురుగా ఉన్న దుకాణంలో కత్తులు, గొడ్డళ్లతో దారుణంగా నరికి చంపారు. దుకాణంలో మందు తాగేందుకు శివ వెళ్లగా ఈ ఘటన చోటుచేసుకుంది. శివతో గతంలో పాతకక్షలు ఉన్న వారే చంపారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. శివకు భార్య అఖిల, కుమార్తె విజయశ్రీ, కుమారుడు రిషి ఉన్నారు. ఘటనా స్థలాన్ని డీఎస్పీ ప్రసన్నకుమార్, ఎస్ఐ బాలునాయక్ పరిశీలించి, వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక జనరల్ ఆసుపత్రికి తరలించారు.

ఏఎస్పీ మౌనిక విచారణ



విచారణ చేస్తున్న ఏఎస్పీ మౌనిక

పెద్దఅడిశర్లపల్లి, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): కులాంతర వివాహం నేపథ్యంలో జరిగిన దాడి కేసుకు సంబంధించి శుక్రవారం నల్లగొండ జిల్లా దేవరకొండ ఏఎస్పీ మౌనిక విచారణ చేపట్టారు. మండలంలోని దుగ్యాల గ్రామానికి చెందిన ఎర్ర కళమ్మ కుమారుడు చంద్రబాబు అదే గ్రామానికి చెందిన యువతిని కులాంతర వివాహం చేసుకున్నాడు. అయితే వివాహాన్ని జీర్ణించుకోలేని యువతి తండ్రి కంభంపాటి అంజయ్య, కుటుంబసభ్యులు ఈనెల 23న తన ఇంటిపై దాడి చేసి తల్లి కళమ్మను గాయపరిచారని చంద్రబాబు పోలీసులకు ఫిర్యాదుచేశాడు. దీంతో ఏఎస్పీ మౌనిక శుక్రవారం దుగ్యాలలోని నేరస్థలంలో విచారణ చేపట్టారు. ఆమె వెంట సీఐ నవీన్‌కుమార్, ఎస్ఐ నర్సింహులు ఉన్నారు.

హత్యకేసులో ఇద్దరు నిందితులకు యావజ్జీవ శిక్ష

నల్లగొండ క్రైం, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): యువకుడి హత్య కేసులో నిందితులిద్దరికి యావజ్జీవ జైలు, రూ.10వేల జరిమానా విధిస్తూ నల్లగొండ జిల్లా మూడో అదనపు, కుటుంబ న్యాయస్థాన జడ్జి డి.దుర్గాప్రసాద్ తీర్పునిచ్చారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. 2014 ఏప్రిల్ 25వ తేదీన అనుముల వంశీకృష్ణ(23), అతని స్నేహితులు ఉజ్వల్, శరత్, వంశీ, శ్రీకాంత్ గ్రీన్‌హిల్స్ కాలనీలో మద్యంతో దావత్ చేసుకున్నారు. ఆ సమయంలో నల్లపరాజు రాజేష్(మెంటల్ రాజేష్), పెరిక సాయితేజ(టిల్లు)లు అక్కడకు వచ్చి వారితో గొడవ పడ్డారు. ఆ సమయంలో స్నేహితులు ప్రతిఘటించడంతో అక్కడినుంచి వెళ్లిపోయారు. అదే రోజు సాయంత్రం వంశీకృష్ణ నల్లగొండలోని శివాజీనగర్ చౌరస్తాలో ఒక్కడే ఉండగా, రాజేష్, సాయితేజలు కత్తి, రాయితో విచక్షణారహితంగా దాడి చేయటంతో వంశీకృష్ణ తీవ్రగాయాలతో స్పృహకోల్పోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు బాధితుడిని నల్లగొండ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న వంశీకృష్ణ తండ్రి రమేష్ కుమారుడి వద్దకు వచ్చి ఏం జరిగిందో తెలుసుకుని రాజేష్, సాయితేజలపై నల్లగొండ రెండో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదైంది. వంశీకృష్ణ పరిస్థితి విషమించడంతో నల్లగొండ జేఎఫ్‌సీఎం జడ్జీ ఆసుపత్రికి వచ్చి మరణ వాంగ్మూలాన్ని (డయింగ్ డిక్లరేషన్) నమోదుచేశారు. అదే రోజు రాత్రి 11.35 గంటలకు వంశీకృష్ణ మృతి చెందాడు. దీంతో హత్య కేసుగా నమోదు చేసిన పోలీసులు నిందితులపై ఐపీసీ సెక్షన్ 302, ఆర్మ్స్ యాక్ట్ 27 (2), క్రిమినల్ అమెండ్‌మెంట్ యాక్ట్ -1932 సెక్షన్ 71(1) ప్రకారం కేసు విచారణ చేపట్టారు. సరైన సాక్ష్యాధారాలను ప్రవేశపెట్టి నేరాన్ని నిరూపించడంతో పాటు, బాధితుడి మరణ వాంగ్మూలం ఆధారంగా శుక్రవారం నల్లగొండ జిల్లా మూడో అదనపు, కుటుంబ న్యాయస్థాన జడ్జి దుర్గాప్రసాద్ నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష, రూ.10వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున ఫ్యామిలీ కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.జవహర్‌లాల్ వాదించారు. అప్పటి ఇన్వెస్టిగేషన్ అధికారులైన సీఐలు రవీందర్, మనోహర్‌రెడ్డి, జె.రవీందర్, ఎస్ఐ క్రాంతికుమార్, ప్రస్తుత డీఎస్పీ శివరాంరెడ్డి, సీఐ రాఘవరావు, ఎస్ఐ సైదులు, సీడీవో బి.సుమన్, లైజన్ అధికారులు నరేందర్, మల్లికార్జున్‌ను ఎస్పీ శరత్‌చంద్రపవార్ అభినందించారు.

రాజేష్ పలు కేసుల్లో నిందితుడు


నల్లగొండ జిల్లా కేంద్రానికి చెందిన నల్లపరాజు రాజేష్ (మెంటల్ రాజేష్), పాత నేరస్థుడని, అతనిపై రౌడీషీట్ ఉందని పోలీసులు పేర్కొన్నారు. 2011లో హత్య కేసు, 2012లో హత్య కేసు, మరో రెండు హత్యాయత్నం కేసులు, 2103లో రెండు హత్యాయత్నం కేసులు నమోదయ్యాయి. వీటితో పాటు పలు ఇతర కేసుల్లో ఇతను ప్రధాన నిందితుడిగా ఉన్నాడని, మొత్తం 18 కేసుల్లో రాజేష్ నిందితుడని పోలీసులు వివరించారు. ఇంటర్ చదివిన రాజేష్ తర్వాత జులాయిగా తిరుగుతూ నేర ప్రవృత్తికి అలవాడు పడ్డాడని పేర్కొన్నారు. మద్యం మత్తులో విచక్షణ మరిచి ప్రవర్తించే క్రమంలో నేరాలకు పాల్పడిన ఘటనలు సైతం గతంలో నమోదైనట్లు పోలీసులు తెలిపారు

అసాంఘిక చర్యల అడ్డుకట్టకు పోలీసుల దృష్టి

(ఆంధ్రజ్యోతి-యాదగిరిగుట్ట రూరల్)

శ్రీలక్ష్మీనృసింహస్వామి కొలువైన ప్రసిద్ధ క్షేత్రం యాదగిరిగుట్ట ప్రాంతంలో అసాంఘిక కార్యక్రమాలను అడ్డుకట్టవేసేందుకు పోలీసులు కార్యాచరణ సిద్ధం చేసుకున్నారు. రాష్ట్రంలోనే అతిపెద్ద ఆలయం కావడంతో నిత్యం భక్తుల రద్దీ ఉంటోంది. దీనిని ఆసరాగా చేసుకుని గుట్టుచప్పుడు కాకుండా కొనసాగుతున్న అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించేందుకు పోలీస్‌శాఖ పెద్దఎత్తున చర్యలు చేపట్టబోతోంది. ఇందులో రాజకీయ పార్టీలను, యువతను భాగస్వామ్యం చేయాలనే ఆలోచన చేస్తున్నారు. ఇందులో భాగంగానే ఈ నెల 20న బాలికలపై లైంగికదాడి ఘటనలో లాడ్జీని సీజ్ చేశారు. యాదగిరిగుట్ట పట్టణంలో 2018లో స్థానిక పోలీసులు ప్రైవేట్ లాడ్జీలతో పాటుగా వేశ్యాగృహాలపై దాడులు చేయడంతో పాటు వాటిని సీజ్ చేసి అసాంఘిక కార్యకలాపాల నిర్మూలన కు కృషి చేశారు. అయితే స్తబ్ధుగా ఉన్న అసాంఘిక కార్యక్రమాలు చేపట్టే నిర్వాహకులు కొంతకాలంగా చాపకింద నీరులా వారి కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. తాజాగా ఈ నెల 20న హైదరాబాద్‌కు చెందిన ముగ్గురు యువకులు, ఆల్వాల్‌కు చెందిన ముగ్గురు విద్యార్థినులను యాదగిరిగుట్టకు తీసుకువచ్చి, ఓ లాడ్జీలో లైంగిక దాడికి పాల్పడ్డారు. ఎలాంటి గుర్తింపు కార్డులు లేకున్నా లాడ్జీ నిర్వాహకులు గదిని అద్దెకు ఇవ్వడం, ఆ రాత్రంతా వారు అక్కడే ఉండటం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ క్రమంలోనే ఇటీవలి కాలంలో పలు ప్రాంతాల్లోని లాడ్జీలపై దాడులు చేసి సీజ్ చేశారు. పలు లాడ్జీ నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు. అంతేకాకుండా కార్డెన్ సెర్చ్ వంటి చర్యలు చేపట్టారు. ఇదిలాఉండగా పోలీసులకు సహకరించేందుకు అఖిలపక్షనాయకులు సైతం సిద్ధమవుతున్నట్లు తెలిసింది. అదేవిధంగా స్థానిక యువత కూడా పోలీసులకు అండగా ఉండటానికి సమాయత్తమవుతున్నారు.

అసాంఘిక చర్యలను ప్రోత్సహిస్తే ఉక్కుపాదమే



రాష్ట్రంలో అతిపెద్ద పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్టలో అసాంఘిక కార్యకలాపాలు కొనసాగించినా, వాటిని ప్రోత్సహించే వారిపై ఉక్కుపాదం మోపుతాం. పట్టణంలోని లాడ్జీలు, గృహాలపై పోలీసులు మెరుపుదాడులు నిర్వహించి, తప్పు జరిగితే క్రిమినల్ కేసులతో పాటు జైలుకు పంపుతాం. లాడ్జీల యజమానులు తప్పకుండా ప్రభుత్వ నియమాలు పాటించకుంటే చర్యలు తప్పవు.అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించే వారు ఆ పనులకు స్వస్తి పలకాలి, లేకుంటే పీడీయాక్ట్ కింద కఠినంగా శిక్షిస్తాం.

- శ్రీనివాస్‌నాయుడు, ఏసీపీ, యాదగిరిగుట్ట

సూర్యాపేట జనరల్ ఆస్పత్రితో ఇద్దరి సస్పెన్షన్

అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి తొలగింపు

భానుపురి, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ముగ్గురు ఉద్యోగులను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రావణ్‌కుమార్ తెలిపారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఇప్పిస్తామని తమ వద్ద డబ్బులు వసూలు చేశారని నలుగురు వ్యక్తులు వారం రోజుల కిందట ఫిర్యాదు చేశారు. ఆ మేరకు విచారణ నిమిత్తం ఇతర విభాగంలోని ముగ్గురు ఉద్యోగులతో కూడిన త్రిమెన్ కమిటీని నాలుగురోజుల కిందట నియమించారు. ఫిర్యాదుదారులు అందించిన ఆధారాలతో త్రిమెన్ కమిటీ విచారణ చేసింది. విచారణలో ఆస్పత్రి అసిస్టెంట్ డైరెక్టర్ నెహ్రానాయక్, సీనియర్ అసిస్టెంట్ వేణు డబ్బులు తీసుకున్నట్లు నిర్ధారణ కావడంతో కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ సస్పెండ్ చేశారని సూపరింటెండెంట్ శ్రావణ్‌కుమార్ తెలిపారు.

నిధుల దుర్వినియోగంతో..

ఆరోగ్యశ్రీ నిధులను దుర్వినియోగం చేశారని, ఇతర అకౌంట్లకు డబ్బులను మళ్లించినట్లు ఆరు నెలల కిందట వచ్చిన ఆరోపణల నేపథ్యంలో విచారణ చేపట్టారు. ఆధారాలను నిర్ధారించుకుని సీనియర్ అసిస్టెంట్ వేణు, ఆరోగ్యశ్రీ డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉమేష్ నిధులను దుర్వినియోగం చేశారని విచారణ కమిటీ నివేదిక కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్‌కు అందించారు. దీంతో డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉమేష్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి కావడంతో విధుల నుంచి తొలగించారు. సీనియర్ అసిస్టెంట్ వేణును సస్పెండ్ చేశారని సూపరింటెండెంట్ శ్రావణ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హతలు ఉంటే ఉద్యోగం వస్తుందే తప్ప డబ్బులు పెట్టి ఉద్యోగం కొనుగోలు చేస్తే చట్టపరమైన నేరం అవుతుందన్నారు. డబ్బులు తీసుకున్న వారిని ఇచ్చిన వారిని సైతం నేరస్థులుగా పరిగణిస్తారన్నారు.

రైతులను మోసగిస్తే కఠిన చర్యలు

మోత్కూరు, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): తూకంలో గాని, ధాన్యం కొనుగోలులో గాని మోసగిస్తే కఠినచర్యలు తీసుకుంటామని యాదాద్రిభువనగిరి జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రోజారాణి హెచ్చరించారు. మోత్కూరు మండలం అనాజీపురం గ్రామంలో ఏర్పాటుచేసిన వేబ్రిడ్జి తూకంలో తేడా ఉండటంతో రైతులు వేబ్రిడ్జి యజమాని, ధాన్యం వ్యాపారిని నిలదీసి కార్యాలయానికి గదికి తాళం వేశారు. ఈ సంఘటన ఈ నెల 26న వేబ్రిడ్జిలో తప్పుడు తూకాలతో మోసం' శీర్షికన పత్రికలు వెలుగులోకి తెచ్చాయి. ఈ సంఘటనపై పౌరసరఫరాల అధికారులు స్పందించి శుక్రవారం అనాజిపురం వేబ్రిడ్జిని పరిశీలించారు. రైతులను విచారించారు. తూనికల, కొలతల జిల్లా అధికారి అందుబాటులో లేకపోవడంతో ఆయన వచ్చి పరిశీలించే వరకు వేబ్రిడ్జిపై తూకాలు నిలిపివేయాలని ఆదేశించారు. వేబ్రిడ్జి కాంటా వద్ద లభ్యమైన పౌరసరఫరాల ఖాళీ బస్తాలను వారు పరిశీలించారు. బస్తాలు గత సీజన్‌లో అక్కడ నిర్వహించిన ధాన్యం కొనుగోలు కేంద్రానికి సంబంధించినవిగా భావిస్తున్నారు. బస్తాల విషయం డీసీవోకు తెలియపర్చుతామని పౌరసరఫరాల శాఖ అధికారులు చెప్పారు. ఏఎస్‌వో సురేష్‌రెడ్డి, ఆర్ఐలు బాలమని, నాగమణి ఆమె వెంట ఉన్నారు.



అనాజిపురంలో వేబ్రిడ్జి వద్ద పౌరసరఫరాల శాఖ ఖాళీ బస్తాలను స్వాధీనం చేసుకున్న డీఎస్‌వో రోజారాణి

ఢిల్లీ నుంచి నగరానికి అక్రమంగా విదేశీ మద్యం

● 44 బాటిళ్లు స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీసులు ● నిందితుల్లో నల్లగొండ వాసులు

హైదరాబాద్‌సిటీ, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): దేశ రాజధాని ఢిల్లీ నుంచి హైదరాబాద్ నగరానికి అక్రమంగా దేశీయ మద్యంతో పాటు విదేశీ మద్యాన్ని సరఫరా చేసి గుట్టుగా విక్రయిస్తున్న ముగ్గురిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 44 బాటిళ్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రకాశంబజార్‌కు చెందిన ఏలూరు రవి, వాద్గర్ శ్రీధర్, వెంకటేశ్వరరావు ముఠాగా ఏర్పడ్డారు. ఢిల్లీలో మద్యాన్ని కొనుగోలు చేసి రైలులో గుట్టుగా హైదరాబాద్‌కు రవాణా చేస్తారు. నగరంలో విక్రయించి వచ్చిన సొమ్మును సమానంగా పంచుకుంటారు. విశ్వసనీయ సమాచారం అందుకున్న ఎక్సైజ్ పోలీసులు సీఐ సౌజన్య బృందం శుక్రవారం రైల్వేస్టేషన్ సమీపంలో మాటువేసి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. మొదట వారి వద్ద 20 మద్యం బాటిళ్లు సీజ్ చేశారు. అనంతరం వారిని విచారించి సుల్తాన్ బజార్‌లో ఓ ఇంట్లో నిల్వ ఉంచిన మరో 24 బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 44 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. నిందితులను నారాయణగూడ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. చాకచక్యంగా విదేశీ మద్యం బాటిళ్లను పట్టుకున్న సిబ్బందిని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం, ఈఎస్ పంచాక్షరి, ఏఈఎస్ శ్రీనివాసరావు అభినందించారు.



విదేశీ మద్యాన్ని స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీసులు, చిత్రంలో నిందితులు

చెర్వుగట్టుకు వెళ్లివస్తామంటూ వెళ్లి..

తల్లీకుమారుడు ఆత్మహత్య

యాదగిరిగుట్ట రూరల్, భువనగిరి రూరల్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : ఆర్థిక, అనారోగ్యం ఇబ్బందులను ఎదుర్కొంటున్న తల్లీకుమారుడు చెర్వుగట్టుకు వెళ్లొస్తామని వెళ్లి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ ఉదంతం ఆలస్యంగా శుక్రవారం వెలుగుచూసింది. సీఐ భాస్కర్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం యాదగిరిగుట్ట పట్టణ అంగడిబజార్‌కు చెందిన కైరంకొండ లలిత(56)కు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుమార్తెలు, పెద్దకుమారుడు సంతోష్ వివాహం కాగా రెండో కుమారుడు కైరంకొండ రామకృష్ణ(35)కు పెళ్లికాలేదు. అతడు మూర్ఛరోగంతో బాధపడుతుండేవాడు. లలితకు ఇటీవల గుండెఆపరేషన్ జరిగింది. దీంతో అనారోగ్యం ఓవైపు, ఆర్థిక ఇబ్బందులతో తరచూ ఇబ్బందులు పడుతుండేవారు. చెర్వుగట్టుకు వెళ్లివస్తే ఆరోగ్యం బాగుపడుతుందన్న నమ్మకంతో ఈ నెల 20 శనివారం తల్లి లలిత, కుమారుడు రామకృష్ణను తీసుకుని బయలుదేరింది. తిరిగి వెళ్లిన వారు మూడు రోజులైనా ఇంటికి రాలేదు. ఎక్కడ వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పెద్ద కుమారుడు కైరంకొండ సంతోష్ ఈ నెల 23న పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేశాడు. సీఐ బొడ్డుపల్లి భాస్కర్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.





లలిత, రామకృష్ణ(ఫైల్‌ఫొటోలు)

రాయిగిరి చెరువులో మృతదేహాల గుర్తింపు

భువనగిరి శివారులోని రాయిగిరి చెరువులో గుర్తుతెలియని రెండు మృతదేహాలను శుక్రవారం గుర్తించారు. బతుకమ్మ పండుగ ఏర్పాటులో భాగంగా రాయిగిరి చెరువు వద్ద భువనగిరి మునిసిపాలిటీకి చెందిన శానిటేషన్ కార్మికుడు కూరెళ్ల యాదగిరి చెరువు పరిసరాలను పరిశీలిస్తుండగా ఆడ, మగ మృతదేహాలు కన్పించాయి. వెంటనే భువనగిరి రూరల్ పోలీసులకు సమాచారం ఇవ్వగా, ఘటనా స్థలానికి భువనగిరి రూరల్ ఎస్‌హెచ్‌వో అనిల్‌కుమార్ చేరుకొని మృతదేహాలను వెలికితీశారు. విచారణలో వారం రోజుల కిందట ఆచూకీ లేకుండా పోయిన యాదగిరిగుట్టకు చెందిన లలిత, రామకృష్ణలుగా పోలీసులు గుర్తించారు. తల్లీ కుమారుడు కలిసి ఆత్మహత్యకు పాల్పడటంతో పట్టణంలో విషాదచాయలు అలముకున్నాయి.

కృష్ణపట్టె భూముల పట్టాల్లో వీడని చిక్కుముడులు

● 2019 రెవెన్యూ భూ రికార్డుల ప్రక్షాళనలోనే వెలుగులోకి అక్రమాలు
● 3వేల ఎకరాల బోగస్ పట్టాలు రద్దుచేసిన ప్రభుత్వం



నల్లగొండ జిల్లా తిరుమలగిరి(సాగర్) మండలం చింతలపాలెంలో సర్వే మ్యాప్‌లను పరిశీలిస్తున్న రెవెన్యూశాఖ అధికారులు(ఫైల్)

తిరుమలగిరి(సాగర్), సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రానికి సరిహద్దు ప్రాంతమైన నల్లగొండ జిల్లా తిరుమలగిరి (సాగర్) మండలం కృష్ణపట్టె ప్రాంత భూముల పట్టాల వ్యవహారంలో చిక్కుముడి వీడటం లేదు. దశాబ్ధాలుగా కృష్ణపట్టె ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ, అటవీ భూములు విస్తారంగా ఉండడంతోపాటు ఆ భూములపై ఎన్నో ఏళ్లగా అక్రమార్కుల కన్ను పడింది. మండలంలో పలు భూ సమస్యలు ఉండడంతో ఈ ఏడాది ప్రారంభంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తిరుమలగిరి(సాగర్)ను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసింది. పలు సంక్లిష్ట భూ సమస్యలు గుర్తించేందుకు ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా ఖాస్తుకబ్జాలో ఉన్న అర్హులైన రైతులను గుర్తించేందుకు ఆరు రెవెన్యూ బృందాలను నియమించి గత ఆరు నెలలకు పైగా సమగ్ర భూ సర్వేను నిర్వహించారు.

తాజా సర్వేలో వెలుగులోకి లీలలు

భూ సర్వే చేస్తున్న క్రమంలో పలు అంశాలు వెలుగుచూశాయి. ప్రధానంగా చింతలపాలెం, నెల్లికల్, తిమ్మాయిపాలెం, జమ్మనకోట తదితర రెవెన్యూ శివార్లలో భూములు లేకున్నా సేద్యం చేయకుండానే 'ధరణి' ద్వారా దొడ్డిదారిన పట్టాదారు పాస్ పుస్తకాలను పొందిన 3069మంది అక్రమార్కులను గుర్తించి వారి పేర్లలో ఉన్న సుమారు 3వేల ఎకరాల భూమిపై హక్కులను రద్దు చేశారు. ఈ విధంగా అక్రమార్కులు 2021 నుంచి 2024 వరకు పలు దఫాలుగా రైతుబంధు, రైతుబీమాతోపాటు ప్రభుత్వ పథకాల ద్వారా కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని కొల్లగొట్టినట్లు రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం ఇటీవల సచివాలయంలో బట్టబయలు చేసింది.

రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన కాలంలోనే..

2019లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 'ధరణి'ని అమలుచేసే క్రమంలో రెవెన్యూ భూరికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టింది. అప్పట్లోనే గత ప్రభుత్వాల హయాంలో కృష్ణపట్టె ప్రాంతంలో జరిగిన అక్రమాలు, భూవివాదాలను గుర్తించి 4వేల ఎకరాలకు పైగా అక్రమ పట్టాదారు పాస్‌పుస్తకాలు జారీ అయిన అంశాలతో 'ఆంధ్రజ్యోతి' ప్రధాన సంచికలో 'భూమి బోగస్' శీర్షికన 2017 సంవత్సరం నవంబరు నెలలో కథనం ప్రచురించింది. దీంతో కృష్ణపట్టె ప్రాంతంలోని రికార్డులను పరిశీలించిన రెవెన్యూ అధికారులు విస్తుపోయే అంశాలను గుర్తించారు. అప్పటి నల్లగొండ జిల్లా కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, జేసీ నారాయణరెడ్డి, చింతలపాలెం, నెల్లికల్లు, తిమ్మాయిపాలెం, జమ్మనకోట తదితర రెవెన్యూ శివార్లలో వాస్తవ భూమి విస్తీర్ణంకంటే దాదాపు రెట్టింపు భూమి పాస్ పుస్తకాల్లో రెవెన్యూ అధికారిక ఆన్‌లైన్‌లోనూ నమోదైందని గుర్తించారు.

కృష్ణపట్టెలో మొత్తం 23వేల ఎకరాలు

తిరుమలగిరి(సాగర్) మండలంలో మొత్తం 23వేల ఎకరాల ప్రభుత్వ, అటవీ భూములు ఉన్నాయి. వీటిలో 12వేల ఎకరాలు ప్రభుత్వ భూములు కాగా, 8వేల ఎకరాలు సాగుకు యోగ్యమైనవాటిగా గుర్తించారు. వీటిలో నాలుగు వేల ఎకరాలకు పట్టాలు ఇవ్వగా, 4వేల ఎకరాలు సేద్యం చేసుకునేందుకు అనుకూలంగా లేకుండా గుట్టలతో ఉన్నాయి. మిగిలిన నాలుగు వేల ఎకరాలకు పట్టాలు ఇవ్వాల్సి ఉంది. అయితే సేద్యానికి అనుకూలం కాని గుట్టలుగా ఉన్న నాలుగు వేల ఎకరాల భూముల్లో అక్రమార్కులు తమ పేరిట పట్టాలు చేయించుకున్నారు. 2017లోనే ఈ అక్రమం వెలుగుచూడగా, పార్ట్-బీలో నమోదుచేసి రీసర్వేకు అధికారులు నిర్ణయించారు. 2021 వరకు భూ సర్వే చేశారు.

కృష్ణపట్టెలో 23వేల ఎకరాల భూమి

తిరుమలగిరి(సాగర్) మండలంలో మొత్తం 23 వేల ఎకరాల ప్రభుత్వ, అటవీ భూములు ఉన్నాయి. వీటిలో 12వేల ఎకరాలు ప్రభుత్వ భూములు కాగా, 8వేల ఎకరాలు సాగుకు యోగ్యమైనవాటిగా గుర్తించారు. వీటిలో నాలుగు వేల ఎకరాలకు పట్టాలు ఇవ్వగా, 4వేల ఎకరాలు సేద్యం చేసుకునేందుకు అనుకూలంగా లేకుండా గుట్టలతో ఉన్నాయి. మిగిలిన 4వేల ఎకరాలకు పట్టాలు ఇవ్వాల్సి ఉంది.

పలు దఫాలుగా కొనసాగిన.. భూ సర్వే

గత ప్రభుత్వ హయాంలో వివాదాస్పదంగా పార్ట్-బీలో ఉన్న భూములను అప్పటి జిల్లా యంత్రాంగం భూ సర్వేను పలు దఫాలుగా నిర్వహిస్తూ ఏళ్ల తరబడి కొనసాగించింది. 2021లో సాగర్ ఉప ఎన్నిక వచ్చిన క్రమంలో ఈ ప్రాంత రైతుల భూసమస్యలను పరిష్కరించేందుకు అప్పటి ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకునే ప్రయత్నం చేసింది. అందుకు అనుగుణంగా అప్పటికే సర్వే పూర్తయిన రైతులను ధరణిలోకి తెచ్చేందుకు పట్టాదారు పాస్‌పుస్తకాలకు సంబంధించిన ప్రొసీడింగ్స్‌ను ఎన్నికలకు ముందు రైతులకు అందజేశారు. అక్రమార్కులు దొడ్డిదారిన ధరణిలో నమోదై పట్టాదారు పాస్ పుస్తకాలు పొందినట్లు ఆరోపణలున్నాయి. ఆ విధంగా అ క్రమంగా పాస్ పుస్తకాలు పొందిన వారిని ఇటీవలి రెవెన్యూ పైలట్ ప్రాజెక్టు ద్వారా గుర్తించి తొలగించారు.

పీటముడి వీడని కాందిశీకుల భూ సమస్య

చింతలపాలెం, తిమ్మాయిపాలెం రెవెన్యూ శివార్లలో గల ఏడు సర్వే నెంబర్లలో సుమారు 2,800 ఎకరాల కాందిశీకుల భూములను నాయకుని తండా, సపావత్‌తండా, చింతలపాలెం, తిమ్మాయిపాలెం, చెన్నాయిపాలెం గ్రామాల రైతులు ఎన్నో ఏళ్లుగా సేద్యం చేసుకుంటున్నారు. అయితే వీరికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో ప్రభుత్వ భూములుగా తాత్కాలికంగా గుర్తించి సేద్యం చేసుకున్న వారికి ప్రభుత్వపరంగా అన్ని పథకాలు వర్తించేలా చేశారు. కానీ 2021లో పార్ట్-బీలో ఈ భూములు నమోదుకావడంతో ధరణిలో ఈ భూముల వివరాలు చేర్చలేదు. ఎంతోకాలంగా అక్కడి రైతులు పలు పార్టీల ప్రజాప్రతినిధులను, నాయకులను తమ భూములకు హక్కులు కల్పించే అంశంపై నిలదీస్తున్నారు. అయితే ఈ అంశం కేంద్ర హోంమంత్రిత్వ శాఖ పరిధిలో ఉండడంతో ఈ భూములకు ఎలా హక్కులను కల్పించే అంశంపై రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు, సీసీఎల్ఏ అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. అయితే ఈ భూములకు ప్రభుత్వం శాశ్వత హక్కులు కల్పిస్తుందని దాని వల్ల ప్రయోజనం చేకూరుతుందని ఈ ప్రాంతానికి సంబంధం లేని పలుకుబడి కలిగిన కొందరు వ్యక్తులు, పలు పార్టీల నాయకులు, పలువురు అధికారులు పెద్ద ఎత్తున భూములను కొనుగోలు చేసినట్లు తెలిసింది. ఈవిధంగా సుమారు 500 ఎకరాలకు పైగా కాందిశీకుల భూములు చేతులు మారాయని సమాచారం.

త్వరలోనే పేదలకు 4వేల ఎకరాల పంపిణీ

రెవెన్యూ పైలట్ ప్రాజెక్టు ద్వారా ఖాస్తుకబ్జాలో ఉంటూ సేద్యం చేసుకుంటున్న అర్హులైన పేద రైతులను రెవెన్యూ యంత్రాంగం గుర్తించింది. దీంతో మండలంలోని 4,219 మంది రైతులకు 4,037 ఎకరాల ప్రభుత్వ భూమికి పట్టాదారు పాస్ పుస్తకాలు అందించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలను ముమ్మరంగా చేస్తోంది. ఇప్పటికే 90శాతం మంది రైతులకు ఈకేవైసీని పూర్తి చేసింది. వచ్చే కొద్ది రోజుల్లోనే నాగార్జునసాగర్ నియోజకవర్గంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి సీఎం రేవంత్‌రెడ్డి నుంచి ఈ ప్రభుత్వ భూములను పంపిణీ చేయాలని కసరత్తు చేస్తున్నారు.

సమస్యలను పరిష్కరించే దిశగా

ఎంతో కాలంగా రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం, రాష్ట్ర ఉన్నతాధికారులు కృషి చేస్తున్నారు. ప్రతీ రైతుకు భూమిపై హక్కు కల్పించే దిశగా పైలట్ ప్రాజెక్ట్‌లో చర్యలు తీసుకున్నాం. ఇందులో భాగంగానే నాలుగువేల ఎకరాలకు అసైన్‌మెంట్ పట్టాలు త్వరలోనే ఇవ్వనున్నాం. అలాగే సాగర్ ముంపువాసుల, కాందిశీకుల భూములను సేద్యం చేస్తున్న రైతులకు హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం పలు మార్గాలను పరిశీలిస్తోంది.

అనిల్, తహసీల్దార్, తిరుమలగిరి(సాగర్)

భూభారతి ఎఫ్‌టీఎస్‌లకు పండుగే

● కాంట్రాక్టు ఉద్యోగులుగా ఆపరేటర్లు ● దసరా కానుకగా వేతనాల పెంపు

ధరణి ఆపరేటర్లుగా పనిచేస్తున్న ఎఫ్‌టీఎస్ (ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్) ఏజెన్సీ ఉద్యోగులను ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించింది. దీనికితోడు జీతాలు పెంచడంతో వేతన జీవుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ధరణి ఆపరేటర్లను ప్రభుత్వం తెలంగాణ భూభారతి ఎఫ్‌టీఎ్‌సలు టీజీటీఎస్ కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించడంతో నిరంతరం కష్టపడుతున్నందుకు ప్రభుత్వం సముచిత గౌరవాన్ని కల్పించిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



మంత్రి పొంగులేటి శ్రీనివా‌స్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న ఎఫ్‌టీఎస్‌లు

(ఆంధ్రజ్యోతి, మిర్యాలగూడ)

ఎఫ్‌టీఎస్‌లకు గతంలో ఏజెన్సీ టెరాసిస్ ద్వారా ఆపరేటర్లకు వేతనాలు అందేవి. టెరాసిస్ కాంట్రాక్టు పూర్తి కాగానే దానిని రద్దుచేస్తూ ధరణి ఆపరేటర్లను తెలంగాణ ప్రభుత్వ టెక్నికల్ సర్వీసెస్‌కు అటాచ్‌చేసింది. రాష్ట్ర ప్రభుత్వం వెబ్‌ల్యాండ్ నిర్వహణకు 2018 మే 23న రాష్ట్రవ్యాప్తంగా మండలానికి ఒకరిని చొప్పున 584 మంది ఎఫ్‌టీఎస్, వారికితోడు 31 జిల్లాల్లో జిల్లా కోఆర్డినేటర్లతో కలిపి 713ని నియమించేందుకు ఇంటిగ్రేటెడ్ ల్యాండ్ రికార్డ్స్ మేనేజ్‌మెంట్ సిస్టం (ఐఎల్అండ్‌ఎఫ్ఎస్) అనే కంపెనీ గతంలో టెరాసిస్ కీ అవకాశం కల్పించింది. కొంతకాలం తర్వాత టెరాసిస్ ఉద్యోగుల నిర్వహణ పారాడిగమ్ ఐటీ కంపెనీకీ అప్పగించింది. నల్లగొండ జిల్లాలో 36, సూర్యాపేట జిల్లాలో 26, యాదాద్రి భువనగిరి జిల్లాలో 19 మంది ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 81మంది ధరణి ఆపరేటర్లుగా పనిచేస్తున్నారు. టెరాసిస్ కాంట్రాక్టు గడువు ముగియడంతో ఉద్యోగుల బాధ్యతను ప్రభుత్వం చేపట్టింది. దీంతో జీవో 63 ప్రకారం వేతనాలు పెరగడమే కాకుండా నెలనెల జీతాలు అందుతాయన్న ఆశతో ఉన్న ఉద్యోగులు గత ఏడాదిగా జీతాలు విడుదల చేయమని కూడా ప్రభుత్వాన్ని కోరలేదని అంటున్నారు. ఎఫ్‌టీఎస్‌లకు రూ.12వేలు ఉన్న నెల జీతాన్ని రూ.28,148కి పెంచుతూ ప్రభుత్వం సెప్టెంబరు 18న నిర్ణయం తీసుకుంది. సెప్టెంబరు 25న ఉత్వర్వులు జారీచేసింది.

పండుగకోసం నెల జీతం మంజూరు చేసిన కలెక్టర్

గత జూలై నుంచి ఎఫ్‌టీఎస్‌లు జీతాలు అందక ఇబ్బందులు పడుతుండటంతో ఆర్థిక సమస్యలపై నల్లగొండ కలెక్టర్ దృష్టి సారించారు. ధరణిస్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన భూభారతిలో సమస్యలను పరిష్కరించేందుకు అహర్నిశలు శ్రమించిన ఎఫ్‌టీఎస్‌లు జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నట్లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో వారి అభ్యర్థన మేరకు గత వారం నెల జీతాన్ని మంజూరు చేయడంతో దసరా పండుగకు పస్తులు తప్పాయని ఊపిరి పీల్చుకున్నారు.

ఆశ ఫలించింది



ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించి గౌరవించింది. తక్కువ జీతంతో ఆర్థిక అవసరాలు తీరక ఇబ్బందులు పడుతుండగా అనేక మార్లు ప్రభుత్వానికి జీతాలు పెంచమని విన్నవించుకున్నాం. ప్రభుత్వం జీతాలు పెంచుతామని మాట ఇచ్చింది. జీతాలు పెంచి మా ఆశను తీర్చింది.

సిల్వేరు హర్ష, ఎఫ్‌టిఎస్, మాడ్గులపల్లి

వైభవంగా సువర్ణ పుష్పార్చన



ఊంజల్ సేవోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధిలో శుక్రవారం స్వామివారికి స్వర్ణపుష్పార్చన, అమ్మవారికి ఊంజల్ సేవోత్సవం వైభవంగా నిర్వహించారు. పాతగుట్ట ఆలయంలో నిత్య పూజలు సంప్రదాయ రీతిలో కొనసాగాయి. అనుబంధ శివాలయంలో పర్వతవర్థిని శ్రీ రామలింగేశ్వర స్వామి వారికి నిత్య పూజలు, యాగశాలలో చండీ హోమం శైవాగావ పద్ధతిలో చేపట్టారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల నుంచి రూ.12,45,968 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఇన్‌చార్జీ ఈవో గుగులోతు రవినాయక్ తెలిపారు. కాగా, స్వామివారిని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కుటుంబ సమేతంగా దర్శించుకుని స్వయంభువులకు ప్రత్యేక పూజలు చేశారు. వేద మండపంలో పండితులు వేద ఆశీర్వచనం చేసి లడ్డు ప్రసాదం అందజేశారు. శివాలయంలో ఐదవ రోజు మహాలక్ష్మీదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

యాదగిరిగుట్ట ఆలయానికి ఎక్సలెన్స్ అవార్డు

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం తెలంగాణ టూరిజం ఎక్సలెన్స్ (ఉత్తమ ఆధ్యాత్మిక, పర్యాటక క్షేత్రం) అవార్డుకు ఎంపికైనట్లు ఇన్‌చార్జీ ఈవో గుగులోతు రవినాయక్ తెలిపారు. అంతర్జాతీయ పర్యాటక దినోత్సవంలో భాగంగా శనివారం (నేడు) ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని శిల్పాకళా వేదికలో సీఎం రేవంత్‌రెడ్డి ఈ అవార్డును అందజేయనున్నారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి సీఎంవో కార్యాలయం నుంచి ఈ ఉత్తర్వులు వచ్చినట్లు రవినాయక్ వివరించారు. రాష్ట్రంలోనే పెద్దసంఖ్యలో భక్తుల రద్దీ ఉన్న యాదగిరిగుట్ట ఆలయంలో పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వటం, ప్రసాదాల తయారీలో నాణ్యతకు ఈ అవార్డు ప్రకటించారని తెలిపారు.

సౌత్‌జోన్ కబడ్డీ పోటీలకు మఠంపల్లి విద్యార్థులు

మఠంపల్లి, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ పట్టణంలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీలో ఇటీవల జరిగిన సౌత్ జోన్ కబడ్డీ పోటీల్లో మఠంపల్లి విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఎంపికయ్యారు. సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన ముల్కపల్లి గురుమూర్తి, మంగళపల్లి మహే‌ష్‌బాబు, దేశభోయిన అనిల్ కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబరిచారు. అక్టోబరు 4నుంచి 7వరకు కర్ణాటక రాష్ట్రంలోని రాణి చెన్నమ్మ యూనివర్సిటీలో జరిగే సౌత్‌జోన్ పోటీల్లో పాల్గొననున్నారు. ఈ పోటీల్లో కర్ణాటక, తమిళనాడు, కేరళ, తెలగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పాల్గొంటారని, ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టులోని మహాత్మాగాంధీ యూనివర్సిటీ తరపున కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని పీఈటీ సతీష్ శుక్రవారం విలేకర్లకు తెలిపారు. సౌత్‌జోన్ కబడ్డీ పోటీలకు మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపిక కావడంపై పలువురు అభినందించారు.

దసరా పండుగకు వెళ్తూ..

● రోడ్డు ప్రమాదంలో బాలుడి మృతి



అభిరామ్ మృతదేహం

భువనగిరి రూరల్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): దసరా పండుగకు సొంతూరుకు కారులో వెళ్తుండగా ప్రమాదవశాత్తు జరిగిన ఘటనలో కుమారుడు అభిరామ్ (4)అక్కడికక్కడే మృతి చెందగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం చందుపట్ల గ్రామ శివారులో చోటు చేసుకుంది. భువనగిరి రూరల్ ఎస్‌హెచ్‌వో అనిల్‌కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మోత్కూరుకు చెందిన చేకూరి నర్సింహ కుమార్తె స్నేహ, ఆమె కుమారుడు అభిరామ్, స్నేహ తల్లి విజయ నిర్మల, స్నేహ సోదరుడు(వరుసకు) నిఖిల్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ మేడిపల్లి నుంచి దసరా పండుగ కోసం స్వగ్రామమైన మోత్కూరుకు కారులో బయలుదేరారు. మార్గ మధ్యలోని భువనగిరి మండలం చందుపట్ల శివారుకు చేరుకోగానే వర్షం అధికంగా కురుస్తుండడంతో కారు సమీప గుంతలోకి దూసుకువెళ్లి చెట్టును ఢీకొట్టింది. దీంతో అభిరామ్ తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో ఉన్న విజయనిర్మల, స్నేహ, నిఖిల్ తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను పోలీసులు ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు భువనగిరి రూరల్ ఎస్‌హెచ్‌వో అనిల్‌కుమార్ తెలిపారు. కాగా, అభిరామ్ తండ్రి హైదరాబాద్ పాతబస్తీలోని ఛత్రినాక పోలీస్ స్టేషన్‌లో సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

భారీ వర్షంతో పొంగిన వాగులు

తిరుమలగిరి(సాగర్)/ వేములపల్లి, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా తిరుమలగిరి(సాగర్) మండలంలో గురువారం అర్ధరాత్రి నుంచి కురిసిన భారీ వర్షం ధాటికి వాగులు, వంకలు పొంగిపొర్లాయి. అర్ధరాత్రి నుంచి తెల్లవారేసరికి పెద్ద ఎత్తున వర్షం కురవడంతో వరదనీరు ప్రధాన రహదారులపైకి చేరి ఏరులై పారింది. దీంతో అల్వాల ఎక్స్ రోడ్డు నుంచి డొక్కలబాయితండా వరకు సుమారు 12గ్రామాలకు వాహనాల రాకపోకలు మధ్యాహ్నం వరకు స్తంభించిపోయాయి. అయితే మెయిన్ రోడ్డుపై నుంచి భారీగా వరద నీరు చేరి ప్రవహిస్తుండడంతో ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా పోలీసులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. మండల కేంద్రానికి సమీపంలోని మెయిన్ రోడ్డుపై బర్లబంధం, బడాయిగడ్డ బం ధంపై వరద ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ఆయా ప్రాంతాల్లో పోలీసులు పహారా ఉండి వాహనదారులు వెళ్లకుండా చర్యలు తీసుకున్నారు. సుమారు 8గంటల పాటు రోడ్డుపై వరదతాకిడి తగ్గకపోవడంతో మధ్యాహ్నం వరకు వాహనాలు నిలిచిపోయాయి. కాగా వాగుల వెంట ఉన్న సుమారు 200 ఎకరాలకు పైగా వరి పంట వరద నీటిలో మునిగిందని రైతులు పేర్కొన్నారు.



వేములపల్లి: శెట్టిపాలెం గ్రామ శివారులో ఉధృతంగా ప్రవహిస్తున్న చిత్రపరక వాగు

● వేములపల్లి మండలంలోని చిత్రపరక వాగు, పాలేరువాగుకు వరద నీరు భారీగా పోటెత్తడంతో ఆయా గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులకు గురయ్యారు. శెట్టిపాలెం శివారులో చిత్రపరక వాగు బ్రిడ్జి వెంట గల లోతట్టు వరి పొలాలు నీట మునిగాయి. కాగా చెక్‌డ్యాంలు జలకళను సంతరించుకున్నాయి.

మూసీకి వరద.. 9గేట్లు ఎత్తివేత

కేతేపల్లి, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నాగార్జునసాగర్ తర్వాత రెండో పెద్ద సాగునీటి వనరుగా ఉన్న మూసీ ప్రాజెక్టుకు శుక్రవారం రాత్రి వరద పోటెత్తింది. హైదరాబాద్ నగరంతోపాటు ఎగువ మూసీ పరివాహక ప్రాంతాల్లో రోజుల తరబడి విస్తారంగా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. శుక్రవారం రాత్రి ప్రాజెక్టు 9క్రస్టుగేట్లను ఎత్తి 17వేల క్యూసెక్కుల నీటిని దిగువ మూసీకి విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రం 6530.23క్యూసెక్కులుగా ఉన్న ఇన్‌ఫ్లో రాత్రి పొద్దుపోయే సరికి మరింత పెరిగి 17వేల క్యూసెక్కులకు చేరింది.

సాగర్ 26 గేట్ల నుంచి కొనసాగుతోన్న నీటి విడుదల

నాగార్జునసాగర్: నాగార్జునసాగర్ ప్రాజెక్టు 26 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల కొనసాగుతోంది. సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు (312.0450టీఎంసీలు) కాగా శుక్రవారం సాయంత్రానికి 587.40 అడుగులుగా (305.7464టీఎంసీలు) నమోదైంది. సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 8529 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 33,251 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1800 క్యూసెక్కులు, 26 క్రస్ట్‌గేట్ల నుంచి 2,30,182 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ నుంచి మొత్తం 2,73,762 క్యూసెక్కుల నీరు విడుదల అవుతుండగా ఎగువ నుంచి 2,73,762 క్యూసెక్కుల నీరు సాగర్‌కు వచ్చి చేరుతోంది.

మోత్కూరులో కుంగిన మినీ ట్యాంక్‌బండ్ కట్ట

మోత్కూరు, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): మోత్కూరు మండల కేంద్రంలోని మోత్కూరు పెద్దచెరువు, మినీ ట్యాంక్‌బండ్ కట్ట సుమారు 20 అడుగుల పొడవు, పది అడుగుల వెడల్పు, 3 అడుగుల లోతుతో కుంగింది. శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు క్రమంగా కుంగుతూనే ఉంది. కట్ట అక్కడ కుంగడం ఇది రెండో సారి. గతంలో అదే స్థలంలో కట్ట కుంగిపోగా మరమ్మతులు చేశారు. మళ్లీ అక్కడే కుంగింది. మినీ ట్యాంకు బండ్ కట్ట నిర్మించిన నాలుగేళ్లలోనే రెండు సార్లు కుంగడం పనుల నాణ్యతలోని డొల్ల తనం బహిర్గతమవుతున్నదని పలువురు ఆరోపిస్తున్నారు. కట్ట కుంగిన సమాచారం తెలుసుకున్న పోలీసులు కట్ట కుంగిన చోట బారికేడ్లు ఏర్పాటు చేశారు.



కుంగిన మినీ ట్యాంకు బండ్ కట్ట



బారికేడ్లు ఏర్పాటు చేస్తున్న పోలీసులు

పక్కనుంచి వాహనాలు వెళుతున్నప్పటికీ కుంగుబాటు క్రమంగా పెరుగుతుందేమోనని ఆందోళన చెందుతున్నారు. కుంగిన మినీ ట్యాంకు బండ్ కట్టను నీటిపారుదల శాఖ సూర్యాపేట ఎస్ఈ శివధర్మ తేజ, తిరుమలగిరి ఈఈ సత్యనారాయణ ఏఈలు చంద్రశేఖర్, అఖిల్, ఆర్ అండ్ బీ ఏఈ మెంట స్వామి, తహసీల్దార్ పి.జ్యోతి, మునిసిపల్ కమిషనర్ కె.సతీష్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఈ శివధర్మతేజ విలేకరులతో మాట్లాడుతూ కట్టలోంచి కొద్దిగా నీరు లీక్ అవుతున్నదన్నారు. వెంటనే తాత్కాలిక మరమ్మతులు చేపడుతామన్నారు. వాహనాలు కుంగిచోటుకు రాకుండా బారి కేడ్లు ఏర్పాటు చేశామని, వాహనదారులు కూడా అక్కడి నుంచి వేళ్లేప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాకాలం ముగిసిన తర్వాత చెరువులో నీరు లేనప్పుడు పరిశీలించి శాశ్వత పరిష్కారం కోసం తగిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపుతామన్నారు.

జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక



వర్షిత్, సౌమ్య

నల్లగొండ స్పోర్ట్స్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : హైదరాబాద్ నిజాం కాలేజీ మైదానంలో ఈనెల 29వ తేదీ వరకు జరిగే 17వ మినీ సబ్ జూనియర్ బాల, బాలికల జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు నల్లగొండకు జిల్లా కట్టంగూర్ మండలం చెరువు అన్నారం జడ్పీ హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న అద్దంకి వర్షిత్, కనగల్ మండలం జి.ఎడవెల్లి జడ్పీ హైస్కూల్‌లో 8వ చదువుతున్న పర్సనబోయిన సౌమ్య ఎంపికయ్యారు. రాష్ట్ర హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర మినీ సబ్ జూనియర్ బాల, బాలికల హ్యాండ్ బాల్ ఎంపిక పోటీల్లో ఇద్దరు క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఉమ్మడి నల్లగొండ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతకాయల పుల్లయ్య తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు క్రీడాకారులు ఎంపిక కావడంపై ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కందాల రమ, దొడ్డి విజయలక్ష్మి హర్షం వ్యక్తం చేశారు.

'స్థానిక' ఎన్నికలకు సై

(5వ పేజీ తరువాయి)

69 శాతానికి చేరనుంది. ఎస్టీలకు 9శాతం, ఎస్సీలకు 18శాతం, బీసీలకు 42శాతం ఈ ఎన్నికల్లో రిజర్వేషన్ వర్తిస్తుంది. మొత్తం సీట్లలో 50శాతం మహిళలకు రిజర్వ్ చేస్తారు. గత ఎన్నికల కంటే బీసీలకు 19శాతం అధికారికంగా రిజర్వేషన్ పెరగడంతో స్థానిక సంస్థల్లో వారి ప్రాతినిథ్యం పెరగనుంది.

ప్రాథమిక ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారయంత్రాంగం

ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం ఎప్పుడు ఆదేశిస్తే అప్పుడు నిర్వహించేందుకు వీలుగా ఉమ్మడి జిల్లాలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. పరిషత్ స్థానాలకు ఎంపీటీసీ, పోలింగ్‌స్టేషన్ల వారీగా ఓటర్ల జాబితాలు ఇప్పటికే ప్రచురించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు సంబంధించిన బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేశారు. ఎన్నికల సిబ్బందిని సైతం అందుబాటులో ఉంచారు. అదేవిధంగా వార్డు స్థానాల వారీగా గ్రామపంచాయతీల ఓటర్ల జాబితాలు మొదలు, పోలింగ్ సిబ్బంది, బ్యాలెట్ పత్రాలు, బాక్సులు సిద్ధమయ్యాయి. పోలీస్ యంత్రాంగం సైతం ఎన్నికల షెడ్యూల్ వెలువడినప్పటి నుంచి ఫలితాల ప్రకటన వరకు అవసరమైన బందోబస్తుకు అనుగుణంగా ఏర్పాట్లు పూర్తిచేసి సిద్ధంగా ఉంది.

రిజర్వేషన్లపై తీవ్ర ఉత్కంఠ

జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలతో పాటు గ్రామపంచాయతీ సర్పంచ్‌లు, ఎంపీటీసీ స్థానాలు, వార్డు సభ్యుల స్థానాలకు రిజర్వేషన్లపై ఇప్పటికే తాజా రిజర్వేషన్ శాతాలకు అనుగుణంగా జాబితాలు రూపొందించారు. కలెక్టర్లు ఈ జాబితాలను ఒకటికి, రెండు పర్యాయాలు పరిశీలించి సీల్డ్ కవర్‌లో భద్రపరచి పంచాయతీరాజ్ కమిషనర్‌కు నివేదించారు. కమిషనర్ స్థాయిలో జడ్పీ చైర్మన్ స్థానాలకు సైతం రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు తెలుస్తోంది. శనివారం ఈ జాబితాలు రాష్ట్ర కమిషనర్ వద్ద ఆమోదం పొందిన తక్షణమే గెజిట్ ప్రకటిస్తారు. అనంతరం జిల్లాల్లో వివరాలు వెల్లడిస్తారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నల్లగొండ, యాదాద్రిభువనగిరి, సూర్యాపేట జడ్పీ చైర్మన్ పదవులు ఏ వర్గాలకు రిజర్వ్ అయ్యాయనే అంశంపై చర్చ సాగుతోంది. రాష్ట్రంలోనే అతిపెద్దదైన నల్లగొండ జడ్పీ చైర్మన్ పదవి ఏ వర్గానికి రిజర్వ్ అయిందనే అంశంపై రాజకీయవర్గాల్లో ఆసక్తి నెలకొంది. ఆయా వర్గాలకు రిజర్వ్ అయిందని పేర్కొంటూ సోషల్‌మీడియాలో పోస్టులు వైరల్ అవుతుండగా, అధికారవర్గాలు మాత్రం సమాచారం లేదని ఖండించాయి. శనివారం సాయంత్రానికి రిజర్వేషన్ల వివరాలను కలెక్టర్లు ప్రకటించే అవకాశముందని తెలుస్తోంది.

ఐలమ్మ ఉద్యమం భావితరాలకు స్ఫూర్తిదాయకం



సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణ

నల్లగొండ టౌన్, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): తెలంగాణ సాయుధ పోరాట వీరనారి, ధీరవనిత చాకలి ఐలమ్మ ఉద్యమం భావితరాలకు స్ఫూర్తిదాయకమని ఉత్సవ కమిటీ రాష్ట్ర వైస్ చైర్మన్, ఎంబీసీ జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ అన్నారు. ఐలమ్మ జయంతి సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని రజక భవన్‌లో వద్ద ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఐలమ్మ భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాటంలో ముందు భాగాన నిలబడి పోరాడిందన్నారు. ప్రభుత్వం వెంటనే ట్యాంక్‌బండ్‌పై ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామరాజు, బీసీ సంక్షేమశాఖ అధికారి రాజ్ కుమార్, నాగిళ్ల మురళి, శేకర్‌రెడ్డి, అంజయ్య, చెన్నయ్య, రాములు, వేణు, సత్తయ్య పాల్గొన్నారు. అనంతరం ఐలమ్మ ఉత్సవ కమిటీ రాష్ట్ర వైస్‌చైర్మన్‌గా నియమింపబడిన సత్యనారాయణను సన్మానించారు.

● నకిరేకల్: తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ ఆశయ సాధన



బెటాలియన్‌లో ఐలమ్మకు నివాళులర్పిస్తున్న కమాండెంట్

కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే వీరేశం అన్నారు. ఐలమ్మ జయంతి సందర్భంగా నకిరేకల్ పట్టణంలో ఐలమ్మ చిత్రపటానికి వద్ద పూలమాలలు వేసి కేక్‌కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచానికి తిరుగుబాటు నేర్పిన గొప్ప మహిళ చాకలి ఐలమ్మ అని కొనియాడారు. కార్యక్రమంలో ఆరు గ్యారెంటీల మేనిఫెస్టో కమిటీ సభ్యుడు చామల శ్రీనివాస్, మునిసిపల్ చైర్‌పర్సన్ చెవుగోని రజితశ్రీనివాస్, కౌన్సిలర్లు యాసారపు లక్ష్మి వెంకన్న, గాజుల సుకన్య శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

● నల్లగొండటౌన్: జిల్లా కేంద్రంలోని పలు కార్యాలయాలలో అధికారులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అదే విధంగా వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఆమె విగ్రహానికి పూలమాలలు వే శారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ శరత్‌చంద్రపవార్ ఆమె చిత్ర పటానికి పూలమాలలేసి నివాలర్పించి ఆమె సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అడిసినల్ ఎస్పీ రమేష్, ఎస్బీ డీఎస్పీ శ్రీనివాసులు, ఆర్ఐలు సంతోష్, శ్రీను పాల్గొన్నారు. అన్నెపర్తిలోని 12వ బెటాలియన్‌లో ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని కమాండెంట్ వీరయ్య ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు సీహెచ్. ఆంజనేయరెడ్డి, నర్సింగ్ వెంకన్న, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు. కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలనాధికారి మోతీలాల్ పాల్గొన్నారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సాగర్‌రోడ్డులో గల ఐలమ్మ విగ్రహానికి సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మిర్యాల యాదగిరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు వంగూరు నారాయణయాదవ్, బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు పుట్ట వెంకన్న గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకన్న యాదవ్, ఎలక్ట్రిసిటీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకన్న పాల్గొన్నారు.

● నాంపల్లి మండలం తుమ్మలపల్లిలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పలువురు నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

● చిట్యాలలో సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన జిట్ట సరోజ, జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, సుధాకర్‌రెడ్డి, రాజయ్య పాల్గొన్నారు.

● చిట్యాలరూరల్ : చిట్యాల మండలంలోని పెద్దకాపర్తిలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కందిమళ్ళ శిశుపాల్‌రెడ్డి, మర్రి జలంధర్‌రెడ్డి, కాటం వెంకటేశం, నీలకంఠం లింగస్వామి, ఏదుళ్ల అజిత్‌రెడ్డి, చిన్నసామి, రవి, నర్సింహ, గంట్ల రవీందర్‌రెడ్డి, జానయ్య, నర్సింహ, తిమ్మయ్య పాల్గొన్నారు.



నకిరేకల్‌లో కేక్ కట్ చేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వీరేశం

● కనగల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దార్ పద్మ, ఎంపీడీవో సుమలత, ఎస్ఐ విఘ్నేశ్వర్‌రెడ్డి, ఆర్ఐలు సునీత, యాదగిరి, గోవర్ధనాభాయ్, నాయకులు లక్ష్మీనారాయణ, శ్రీను పాల్గొన్నారు.

● నార్కట్‌పల్లి మండలంలోని అమ్మనబోలులో రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు చెర్కు పెద్దులు, నాయకులు ఆమంచి అంజయ్య, దామెర వేణు, రమేష్, నర్సింహ, శంకరయ్య, వెంకన్న, లింగస్వామి పాల్గొన్నారు.

● శాలిగౌరారం: మండలకేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దార్ బిట్ల ప్రసాద్, నాయకులు తాందారి సత్తయ్య, అక్కెనపల్లి శ్రీరాములు, నాగయ్య, సోమయ్య, ఎల్లయ్య, శ్రీను, అంజయ్య, నగేష్, వెంక న్న, మల్లేష్, శ్రీకాంత్, వెంకటేష్, అరవింద్ పాల్గొన్నారు.

● కట్టంగూరు: ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీవో జ్ఞానప్రకాశ్‌రావు, ఎంపీవో స్వరూపారాణి, చలపతి, ఏపీవో రామ్మోహన్, ఇందిర, శేఖర్, సత్యనారాయణచారి పాల్గొన్నారు.

● మునుగోడులో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ త్యాగాలు ఆదర్శమని, ఆమె ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మునుగోడులో రజక సంఘం మండలాధ్యక్షుడు బాసరాజు సత్తయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పలువురు నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, బూడిద లింగయ్యయాదవ్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్‌రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షుడు పల్వాయి జితేందర్‌రెడ్డి, నాయకులు పల్వాయి చెన్నారెడ్డి, సైదులు సాయిలు, ఎల్లయ్య, యాదయ్య, నర్సింహ, స్వామి, లింగయ్య, నవీన్, రేవెల్లి గణేష్ పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీ కొనసాగించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సంఘం జిల్లా అధ్యక్షుడు సాగర్ల మల్లేష్

గట్టుప్పల, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): గొర్రెల పంపిణీ పథకాన్ని కొనసాగించాలని గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షుడు సాగర్ల మల్లేష్ అన్నారు. గట్టుప్పల మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సంఘం మండల మహాసభకు ఆయన హాజరై మాట్లాడారు. డీడీలు కట్టి పెండింగ్‌లో ఉన్న గొర్రెల పెంపకందారులకు వెంటనే గొర్రెలు పంపిణీ చేయాలని, పెంపకందారుల బ్యాంకు ఖాతాలపై పెట్టిన ఫ్రీజింగ్ ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రమాదంలో చనిపోయిన గొర్రెల కాపరుల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, జీవాలకు బీమా పథకాన్ని కొనసాగించాలని అన్నారు. 559, 10, 19 జీవోలను అమలు చేయాలని, ఫారెస్ట్ భూముల్లో జీవాలను మేపకుండా వేధిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సీజనల్‌గా వచ్చే అన్ని రకాల వ్యాధులకు గొర్రెల మందల వద్దనే వ్యాక్సిన్ వేయాలని కోరారు. మునుగోడు మండల కేంద్రంలో ఈ నెల 30న నిర్వహించే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. అచ్చిన శ్రీను అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వృత్తి సంఘాల రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం, కర్నాటి మల్లేశం, చాపల మారయ్య, జెర్రిపోతుల ధనంజయ, కర్నాటి సుధాకర్, వెంకటేశం, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిరంజీవిపై అనుచిత వ్యాఖ్యలు తగవు

● *చిరంజీవి ప్రజాసేవా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంధమల్ల జానయ్యగౌడ్*



జానయ్యగౌడ్

కట్టంగూర్, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): సినీహీరో చిరంజీవిని ఉద్దేశించి ఏపీ అ సెంబ్లీలో నటుడు, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని చిరంజీవి ప్రజాసేవా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంధమల్ల జానయ్యగౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో ఖండించారు. చిరంజీవికి బాలకృష్ణ వెంటనే క్షమాపణ చెప్పాలని పేర్కొన్నారు. హుందాగా వ్యవహరించాల్సిన ఎమ్మెల్యే పదవిలో ఉన్న బాలకృష్ణ చిరంజీవిపై ఆరోపణలు చేయడం తగదన్నారు.

గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం మండల కార్యదర్శి ధనంజయ

చండూరురూరల్, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో మౌలిక సదుపాయాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించాలని సీపీఎం మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని నెర్మట గ్రామంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రప్రభుత్వం 11 సంవత్సరాలుగా ప్రజా సమస్యలను పరిష్కరించకుండా భావోద్వేగాలను రెచ్చగొడుతుందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు లేకపోవడంతో గ్రామాల్లో సమస్యలు పరిష్కారం కావడం లేదని, ఏడాది కాలంగా అధికారుల పాలనలో జవాబుదారీతనం లోపించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి ఈరటి వెంకటయ్య, నాయకులు బల్లెం స్వామి, కొత్తపల్లి లక్ష్మమ్మ, బొమ్మరగోని యాదయ్య, శంకరయ్య, వెంకన్న, స్వామి, నరసింహ పాల్గొన్నారు.

సిక్కు గురువుల సంస్మరణ యాత్రకు స్వాగతం



సంస్మరణ యాత్రకు స్వాగతం పలుకుతున్న సిక్కులు

చిట్యాల, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): అస్సాం నుంచి చేపట్టిన సిక్కు అమరవీరు ల సంస్మరణ యాత్రకు శుక్రవారం చిట్యాల పట్టణంలో సిక్కులు ఘన స్వాగతం పలికారు. సిక్కు మత తొమ్మిదవ గురువైన శ్రీగురు తేజ్ బహద్దూర్ సాహిబ్‌జీని ఇస్లాం స్వీకరించాలని అప్పటి ఇస్లాం ప్రభువు ఆదేశించాడు. తిరస్కరించిన అతనితో పాటు ముగ్గురు శిష్యులను చిత్రహింసలకు గురిచేసి శిరచ్ఛేదం చేసి 350 సంవత్సరాలు అయిన సందర్భంగా సంస్మరణ యాత్ర చేపట్టినట్లు యాత్ర స్థానిక నిర్వాహకుడు సంత్‌సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బహదూర్‌సింగ్, దీలీప్‌సింగ్, కిర్పాల్‌సింగ్, అంగద్‌సింగ్ పాల్గొన్నారు.

నిలువెత్తు నిర్లక్ష్యం

శాలిగౌరారం, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ అధికారుల, సిబ్బంది నిర్లక్ష్యం వల్ల విద్యుత్ స్తంభాలకు తీగ జాతి చెట్లు అల్లుకుపోయి ప్రమాదభరితంగా మారాయి. నకిరేకల్ - గురజాల ప్రధాన రహదారిలో వల్లాల నుంచి శాలి లింగోటం బస్ స్టేజీ వరకు అనేక విద్యుత్ స్తంభాలకు తీగ జాతి మొక్కలు ఏపుగా పెరిగి అల్లుకుపోయాయి. రహదారి వెంట వెళ్తున్న ద్యుత్ సిబ్బందికి కనిపించినా తీగలను తొలగించడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రమాదకరంగా ప్రధాన రోడ్ల మీదనే ఇలా ఉంటే మారుమూల ప్రాంతాల్లో పరిస్థితి ఎలా ఉంటుందో విద్యుత్ అధికారులకే తెలియాలని పలువురు విమర్శిస్తున్నారు. వర్షాకాలం కారణంగా తీగచెట్లతో వల్ల తరచూ గ్రామాల్లో విద్యుత్ బ్రేక్ డౌన్ అవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆం దోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ బ్రేక్ డౌన్ అయితే తిరిగి విద్యుత్‌ను పునరుద్ధరించడంలో అధికారులు, సిబ్బంది గంటల తరబడి కాలయాపన చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు వెంటనే స్పందిం చి విద్యుత్ స్తంభాలకు అల్లుకుపోయిన తీగ చెట్లను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



బస్‌స్టేజీ సమీపంలో విద్యుత్ స్తంభానికి అల్లుకుపోయిన తీగ జాతి మొక్కలు

మహాలక్ష్మీ దేవిగా దుర్గమ్మ

(ఆంధ్రజ్యోతి, న్యూస్‌నెట్‌వర్క్)

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజైన శుక్రవారం దుర్గాదేవీ మహాలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. పట్టణంలో పలు మండపాల్లో అర్చకులు అమ్మవారిని ఆకుపచ్చ, గులాబీ వస్త్రం, మందార, గులాబీపూలతో అలంకరించి, పూర్ణాలు, క్షీరన్నం, పంచదార అన్నం నైవేద్యంగా సమర్పించారు. కనగల్ మండలం దర్వేశిపురం స్టేజీ వద్ద గల రేణుకా ఎల్లమ్మ ఆలయంలో మహాలక్ష్మీదేవిగా దర్శనమిచ్చారు. అర్చకులు అమ్మవారికి విశేషలంకరణ చేసి ప్రత్యేక పూజలు జరిపారు. నార్కట్‌పల్లిలోని స్థానిక వాసవీభవన్, 13వ వార్డులోని కనకదుర్గా కాలనీల్లోని దుర్గామాత అమ్మవార్లను నోట్ల తో అలంకరించారు. అనంతరం కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం దాతలు, ఉత్సవ కమిటీల సహకారంతో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. చిట్యాల మండలం నేరడలో శ్రీమహమ్మాయి శ్రీశాంబవీదేవి ఆలయంలో శ్రీమహాలక్ష్మీదేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. నేరడ, పెద్దకాపర్తితో పాటు పలు గ్రా మాల్లో ఏర్పాటు చేసిన ఏర్పాటు చేసిన శ్రీకనకదుర్గ అమ్మవారి ప్రతిమ వద్ద సామూహిక కుం కుమార్చన నిర్వహించారు. మునుగోడు భక్తాంజనేయ, శివరామ, కనుకదుర్గ ఆలయాలను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సందర్శించారు. దుర్గామాతను దర్శించుకున్న ఆయన పూజల్లో పాల్గొన్న అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ముందుగా అమ్మవార్లకు ప్రత్యేకంగా తయారు చేయించిన పూలమాల వేశారు.



చండూరులో పూజలు చేస్తున్న మహిళలు



పానగల్‌లో కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు

చండూరు మండలం పుల్లెంల గ్రామంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుంకుమార్చనలో మహిళలు అమ్మవారి శ్రీచక్రానికి కుంకుమార్చన చేశారు. నకిరేకల్ మార్కెట్ రోడ్డులో ప్రతిష్ఠించిన దుర్గామాత విగ్రహం వద్ద శుక్రవారం ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చెవుగోని రజితా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మనది పూలను పూజించే సంస్కృతి

● *ఎఫ్‌సీఐ డివిజనల్ మేనేజర్ సువీన్ కుమార్*

నల్లగొండ, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): ప్రకృతి పూజలను పూజించే సంస్కృతి తెలంగాణలోనే ఉందని భారత ఆహార సంస్థ నల్లగొండ డివిజన్ మేనేజర్ సువీన్ కుమార్, ఏజీఎం డాక్టర్ రా ఘవేంద్రసింగ్ అన్నారు. బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం భారత ఆహార సంస్థ కార్యాలయ ఆవరణలో మహిళా ఉ ద్యోగులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకలను పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు, మహిళల ఔన్నత్యానికి ప్రతీక అని అన్నారు. అనంతరం మహిళా ఉద్యోగులు తెలంగాణ పాటలతో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధికారులు సు మలత, కలైసెల్వి, బిల్లా శ్రీనివాస్‌రావు, రవికుమార్, కె.పాషా, ఆ దిమల్ల శంకర్, రాము, మహిళా ఉద్యోగులు దివ్య, సరిత, హిమ బిందు, ఝాన్సీ, గిరిష్మ, సుప్రియ, శిరీష, భవ్య, స్వాతి, సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండలో బతుకమ్మ ఆడుతున్న ఉద్యోగులు



బతుకమ్మ ఆడుతున్న మహిళలు

నకిరేకల్: నకిరేకల్ వాసవీ క్లబ్ వనిత, వాసవీ క్లబ్ కపుల్స్ ఆధ్వర్యంలో వాసవీమాత దేవాలయ ప్రాంగణంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ దేవరశెట్టి సత్యనారాయణ, జోన్‌చైర్మన్ గుండా నరేందర్, రేపాల పరిమళ, పబ్బతి స్వాతి, బ్రహ్మదేవర వేణు, చంద కృష్ణమూర్తి, శ్రీను, వెంకటేశ్వర్లు, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోషణ మాసోత్సవం

మునుగోడు, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): మహిళా, శిశు సంక్షేమ శాఖ మునుగోడు ప్రాజెక్ట్ పరిధిలో పోషణ మాసోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం ఊకొండి గ్రామ అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు పూర్వ విద్య, పోషణ, సంరక్షణతో పాటు బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ మేరకు పిల్లల తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఎస్. సుమలత, జె.లింగమ్మ, ఉమారాణి, పిల్లల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

ప్రగతి ఫలాలు అందే వేళ

(5వ పేజీ తరువాయి)

లేకుండానే లబ్ధిదారులను లక్కీడ్రా ద్వారా ఎంపికచేశారు. అయితే ప్రభుత్వం మారడంతో ఇల్లు దక్కుతుందో లేదోనని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేశారు. అయితే వారి అనుమానాలను పటాపంచలు చేస్తూ మంత్రి వెంకట్‌రెడ్డి పాత లబ్ధిదారులకే ఇళ్ల ఇవ్వాలని సూచించడంతో ప్రస్తుతం వారికే కేటాయించారు. దీంతో 27న జరిగే కార్యక్రమంలో ఇళ్ల లబ్ధిదారులకు మంత్రి పట్టాలు అందజేయనున్నారు.

నల్లగొండలో ఏటీసీ ప్రారంభోత్సవం

విద్యార్థులకు తక్షణ ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ఏకైక లక్ష్యంగా టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ (టీటీఎల్)తో కలిసి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లలో భాగంగా నల్లగొండలో ఐటీఐ ప్రాంగణంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. దీన్ని మంత్రి వెంకట్‌రెడ్డి ప్రారంభించనున్నారు. దీంతో పాటు ఉమ్మడి జిల్లాలో నల్లగొండ (గర్ల్స్), అనుముల, డిండి, హుజూర్‌నగర్, ఆలేరు, భువనగిరిలో వీటిని నిర్మిస్తున్నారు. అత్యాధునిక ల్యాబ్‌లు, కంప్యూటర్లు, వర్క్‌షాపులు, సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ, ఇతర సామగ్రి, బోధనోపకరణాలు ఇప్పటికే అందుబాటులోకి వచ్చాయి. ఇక్కడ శిక్షణ పూర్తయ్యాక టీటీఎల్ సహా అరబ్ దేశాలు, దేశీయ ఐటీ, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ కంపెనీల్లో తక్షణ ఉద్యోగావకాశాలు కల్పించడం కూడా ఏటీసీ బాధ్యత. దీంతో ఏటీసీలకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యం పెరిగింది. ఒక్కో ఏటీసీని రూ.34కోట్ల నిధులతో నిర్మించారు. ఈ ఏటీసీల నిర్వహణను 10 ఏళ్లపాటు టీటీఎల్ సంస్థ నిర్వహించనుంది. ఏటీసీల ఏర్పాటులో టీటీఎల్ సంస్థ 86.74శాతం వ్యయం భరిస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం 13.26శాతం భరిస్తోంది. ఏటీసీలో ఆరు దీర్ఘకాలిక కోర్సులను ప్రవేశపెట్టగా, అందులో మూడు కోర్సులు ఏడాది కాలవ్యవధి ఉంటే, మరో మూడు కోర్సులు రెండేళ్ల కాలవ్యవధిలో పూర్తవుతాయి. ఈ ఏటీసీలో ఆరు కోర్సుల్లో కలిసి ఒక్కో ఏడాది 122 మంది విద్యార్థులకు శిక్షణ అందుతుంది. అడ్వాన్స్‌డ్ సీఎన్‌సీ మెషినింగ్ టెక్నీషియన్ 24సీట్లు, ఆర్టిఫిషియన్ యాజింగ్ అడ్వాన్స్‌డ్ టూల్స్ 10సీట్లు, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైర్ (మెకానికల్)కోర్సులో 24సీట్లు, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ డిజిటల్ మాన్యుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్ 24 సీట్లు, మెకానికల్ ఎలక్ట్రికల్ వెహికల్ 24 సీట్లు, మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ 20సీట్లు ఏటీసీలో అందుబాటులోకి వచ్చాయి.


నేడు మంత్రి వెంకట్‌రెడ్డి పర్యటన

నల్లగొండ టౌన్, కనగల్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి 27న నల్లగొండ నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఉదయం 9గంటల నుంచి నల్లగొండలోని క్యాంప్ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 10గంటలకు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తారు. 11 గంటలకు పట్టణంలోని ఐటీఐ సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఏటీసీ సెంటర్‌ను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 12.30గంటలకు మండల పరిధిలోని అన్నారెడ్డిగూడెంకు చెందిన లబ్ధిదారులకు డబుల్‌బెడ్‌రూం ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తారు. మధ్యాహ్నం 1.30గంటలకు కనగల్ మండలం తేలకంటిగూడెంలో ఇందిరమ్మ ఇళ్ల సామూహిక గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందజేస్తారు. కాగా, తేలకంటిగూడెంలో శుక్రవారం ఏర్పాట్లను కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ జడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.



ఏటీసీ కేంద్రంలో పలు సూచనలు చేస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
నల్లగొండ
5
శనివారం 27 సెప్టెంబరు 2025
గరిష్ఠం 28.5
కనిష్ఠం 22.0



ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	587.40 (305.7464)	2,73,762	2,73,762
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	643.77 (4.14)	9,727	17,000
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	169.289 (37.3665)	3,01,031	3,09,320

చికెన్ ధరలు	లైవ్ : రూ.120	డ్రెస్ : రూ.200	స్కిన్‌లెస్ : రూ.220



స్థానిక ఎన్నికలకు రెడీ

- బీసీ రిజర్వేషన్ల జీవో విడుదలతో అంతటా ఎన్నికల వాతావరణం
- నేడు కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సమావేశం
- నేటి సాయంత్రానికి స్థానాల వారీగా రిజర్వేషన్ల వెల్లడి!
- నేడో, రేపో ఎన్నికల షెడ్యూల్ వస్తుందనే అంచనా

రాష్ట్ర వ్యాప్తంగా ఏడాదిన్నర కాలంగా వేర్వేరు కారణాలతో వాయిదాపడుతూ వస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధమైంది. కాంగ్రెస్ గడిచిన అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పలు కసరత్తుల అనంతరం స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శుక్రవారం జీవో 9ని విడుదల చేసింది. దీంతో ఎన్నికలకు ప్రధాన అడ్డంకి తొలగింది.

- (ఆంధ్రజ్యోతిప్రతినిధి,నల్లగొండ)

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై ఇప్పటికే ఉమ్మడి జిల్లాల అధికార యంత్రాంగం సమాయత్తమవగా, శనివారం రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ, కలెక్టర్లతో సమావేశం కానున్నారు. ఈ సమావేశం పూర్తయ్యేలోగా జీవో 9 మేరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు కేటాయించాల్సిన రిజర్వేషన్లను సూచిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మరో జీవో జారీ చేయనుంది. అదేవిధంగా సమావేశం అనంతరం కలెక్టర్లు శనివారం సాయంత్రానికి జిల్లాలో కేటాయించిన రిజర్వేషన్ల వివరాలను ప్రకటిస్తారని అంచనావేస్తున్నారు. ఈ ప్రక్రియలు ముగిసిన అనంతరం ఏ క్షణమైనా రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉంది.

69 శాతానికి చేరనున్న రిజర్వేషన్లు

బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇస్తూ జీవో విడుదలవడంతో రాష్ట్రంలో స్థాని క సంస్థల్లో రిజర్వేషన్ల కోటా...

మిగతా 7వ పేజీలో..

నిరుపేదలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ఫలాలు నిరుపేదలకు అందే సమయం ఆసన్నమైంది. రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గంలోని తేలకంటిగూడెంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తయిన ఆరు కుటుంబాల సామూహిక గృహప్రవేశ కార్యక్రమం 27న నిర్వహించనున్నారు. దీంతో జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులకు అందజేసే కార్యక్రమం లాంఛనంగా ప్రారంభంకానుంది. ఈ కార్యక్రమానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హాజరవుతున్నారు.

- (ఆంధ్రజ్యోతిప్రతినిధి,నల్లగొండ)

ప్రగతి ఫలాలు అందే వేళ



తేలకంటిగూడెంలో గృహప్రవేశానికి సిద్ధమైన ఇందిరమ్మ ఇల్లు

గత ప్రభుత్వం అసంపూర్తిగా నిర్మించి వదిలేసిన డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేసే కార్యక్రమం సైతం సామూహిక గృహప్రవేశం అనంతరం మంత్రి వెంకట్‌రెడ్డి ప్రారంభించనున్నారు. నల్లగొండ నియోజకవర్గంలోని అన్నారెడ్డిగూడెంలోని 75 డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల తాళాలు లబ్ధిదారులకు అందజేయనున్నారు. రాజకీయవివక్షకు తావులేకుండా గత ప్రభుత్వ హయాంలో లక్కీడ్రా ద్వారా ఎంపికచేసిన వారికే వీటిని కేటాయిస్తుండడంతో లబ్ధిదారుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. వీటితో పాటు ఇంటర్ సమానస్థాయిలోనే ఆధునిక సాంకేతిక విద్యను విద్యార్థులకు అందించడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో జిల్లా కేంద్రంలో నిర్మించిన అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ (ఏటీసీ)ను సైతం 27న మంత్రి ప్రారంభించనున్నారు. ఇలా మూడు కీలక పథకాలు జిల్లాలో ప్రారంభిస్తుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలు ప్రారంభించనున్న మంత్రి కోమటిరెడ్డి
- నేడు తేలకంటిగూడెంలో సామూహిక ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు
- రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారులకు డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు
- రూ.35కోట్లతో నిర్మించిన ఏటీసీ కేంద్రం ప్రారంభోత్సవం నేడు

గుడిసెవాసులకు నెరవేరిన సొంతింటి కల

నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని కనగల్ మండలం తేలకంటిగూడెంలో నిరుపేదలకు 107 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి. ఈ గ్రామంలో ఇళ్లులేని నిరుపేదలకు 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రస్తుత మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇందిరమ్మ ఇళ్లు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఆ తరువాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇళ్లను మంజూరు చేశారు. అందులో వడ్డెరకాలనీకి చెందిన డేరా ఇళ్లల్లో నివాసం ఉంటున్న 35 మంది ఉన్నారు. వారు ఉంటున్నచోటే ఇళ్లు నిర్మించుకునేందుకు అనుమతి ఇవ్వడంతో అక్కడ కాలనీ నిర్మాణం దాదాపు పూర్తయింది. గ్రామంలో మిగిలిన 72 ఇళ్ల నిర్మాణాలను లబ్ధిదారులు నిర్మించుకుంటున్నారు. వీటిలో ఆరు ఇళ్ల నిర్మాణాలు పూర్తికావడంతో 27న సామూహిక గృహప్రవేశాలకు మంత్రి వెంకట్‌రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి హాజరవుతున్నారు. మంత్రి హామీ మేరకు ఇళ్లు మంజూరు చేయడంతో నిర్మాణాలను పూర్తిచేసుకున్నామని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పాత లబ్ధిదారులకే డబుల్ ఇళ్లు

పేదలకు పథకాలు అందించే విషయంలో రాజకీయ వివక్ష ఉండదని, పేదలు ఎవరైనా రాజకీయాలకు అతీతంగా లబ్ధి చేకూరుస్తామని పదేపదే ప్రకటించిన మంత్రి వెంకట్‌రెడ్డి దాన్ని ఆచరణలోనూ చేసి చూపించారు. నల్లగొండ మండలంలోని అన్నారెడ్డిగూడెంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 75 డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరవగా, వాటి నిర్మాణం పాక్షికంగా పెండింగ్‌లో ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయి కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో పాటు, డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల పథకాన్ని రద్దుచేసి ఆ స్థానంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశపెట్టింది. అయితే అప్పటికే దాదాపు 80శాతం వరకు పూర్తయిన డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లనీ పూర్తిచేసి లబ్ధిదారులకు అందించాలని నిర్ణయించారు. అన్నారెడ్డిగూడెంలోని 75 ఇళ్లను ఇటీవల అన్ని సదుపాయాలతో పూర్తిచేశారు. ఎన్నికలకు ముందే ఈ ఇళ్ల నిర్మాణం అసంపూర్తిగా ఉండటంతోపాటు, మౌలిక వసతులు...

- మిగతా 8వ పేజీలో...

ఎన్నికలను సక్రమంగా నిర్వహించాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ (కలెక్టరేట్), సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలను సవ్యంగా, శాస్త్రీయ పద్ధతిలో సక్రమంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో గ్రామపంచాయతీ ఎన్నికల స్టేజ్-1, స్టేజ్-2 రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణలో ఆమె మాట్లాడారు. ఎన్నికల్లో సొంత నిర్ణయాలు తీసుకోవద్దని, రాజ్యాంగబద్ధంగా నిర్వహించే ఎన్నికల్లో తప్పులు జరిగితే చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయినప్పటి నుంచి ప్రతీ ఉద్యోగి ఎన్నికల సంఘం నియంత్రణలో పనిచేయాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల సంఘం జారీచేసిన హ్యాండ్ బుక్ ఆధారంగా నియమ, నిబంధనలను తెలుసుకోవాలన్నారు. ఎక్కడా రీపోలింగ్ లేకుండా చూడాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్యను ఆదేశించారు. ఓటింగ్ కంపార్ట్‌మెంట్ ఏర్పాటులో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల విధులకు నియమించే ఉద్యోగులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలన్నారు. సమావేశంలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, గృహనిర్మాణశాఖ పీడీ రాజ్‌కుమార్, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ రమేష్, మాస్టర్ ట్రైనర్ బాలు, పాల్గొన్నారు.



చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్ర పవార్

భూ పోరాటానికి నాంది పలికిన ఐలమ్మ

(ఆంధ్రజ్యోతి, నల్లగొండ టౌన్): తొలి భూపోరాటానికి నాందిపలికిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని నాగర్జునసాగర్‌రోడ్డులో ఉన్న ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో చాకలి ఐలమ్మ కీలక పాత్ర పోషించారని అన్నారు. కార్యక్రమంలో ఎస్పీ శరత్‌చంద్ర పవార్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్, ఇన్‌చార్జి డీఆర్వో వై.అశోక్‌రెడ్డి, గృహనిర్మాణశాఖ పీడీ రాజ్‌కుమార్, బీసీ సంఘాల ప్రతినిధులు కొండూరు సత్యనారాయణ, రామరాజు, పాల్గొన్నారు.

నోడల్ అధికారులు కీలకంగా పనిచేయాలి

ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్

నల్లగొండ (కలెక్టరేట్), సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీ ఎన్నికల్లో తప్పులు దొర్లకుండా నోడల్ అధికారులు కీలకంగా పనిచేయాలని స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్ అన్నారు. శుక్రవారం తన ఛాంబర్‌లో పంచాయతీ ఎన్నికల నోడల్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలను తెలికగా తీసుకోవద్దని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పక్కాగా అమలు చేయాలన్నారు. బ్యాలెట్ పేపర్ల ముద్రణ, ట్రా న్స్‌పోర్టు, ఎన్నికల వ్యయ నిర్వహణ, తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికలకు నోడల్ అధికారుల నియామకం

గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి నోడల్ అధికారులను కలెక్టర్ ఇలా త్రిపాఠి నియమించారు. మ్యాన్ పవర్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారిగా డీఈవో భిక్షపతి, బ్యాలెట్ బాక్సుల నిర్వహణ అధికారిగా సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీ సుజాత, ట్రాన్స్‌పోర్ట్ మేనేజ్‌మెంట్ అధికారిగా జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారి లావణ్య, ట్రైనింగ్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారిగా గృహనిర్మాణ శాఖపీడీ రాజ్‌కుమార్‌ను నియమించారు. అదేవిధంగా మెటీరియల్ మేనేజ్‌మెంట్ అధికారిగా డీఆర్డీవో శేఖర్‌రెడ్డి, ఎన్నికల ప్రవర్తన నియమావళి, ఎన్నికల నిర్వహణ అధికారిగా నల్లగొండ సీపీవో వై.అశోక్‌రెడ్డి, ఎన్నికల వ్యయ నిర్వహణ అధికారిగా డీసీవో పత్యానాయక్, ఎన్నికల పరిశీలకుల అధికారిగా జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ జి.వి.రమేష్‌ను నియమించారు. బ్యాలెట్ పత్రాల అధికారిగా జేడీఏ శ్రవణ్‌కుమార్, మీడియా కమ్యూనికేషన్ నోడల్ అధికారిగా డీపీఆర్‌వో వెంకటేశ్వర్లు, హెల్ప్‌లైన్ కంప్లైంట్స్ అధికారిగా జడ్పీ సీఈవో శ్రీనివాసరావు, నివేదికల నోడల్ అధికారిగా డీపీవో కార్యాలయ ఏవో ఎస్.కృష్ణను నియమించారు.

ఎక్సైజ్‌శాఖకు దరఖాస్తుల బోణీ

రామగిరి, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): మద్యం టెండర్లకు శుక్రవారం నోటిఫికేషన్ విడుదల కాగా, దరఖాస్తుల ప్రక్రియ కూడా ప్రారంభమైంది. జిల్లాలో 154 మద్యం దుకాణాలు ఉండగా, మిర్యాలగూడ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 45వ నెంబర్ దుకాణానికి అదే ప్రాంతానికి చెందిన ఒకరు దరఖాస్తుచేశారు. శుక్రవారం మంచి రోజు కావడంతో దరఖాస్తు చేసినట్లు తెలిసింది.

ఐదుగురికి హెడ్‌కానిస్టేబుళ్లుగా పదోన్నతి



పదోన్నతి పొందిన హెడ్‌కానిస్టేబుళ్లతో ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నల్లగొండ క్రైం, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగంలో పనిచేస్తున్న ఐదుగురు కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి లభించింది. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో వారికి ఎస్పీ శరత్‌చంద్ర పవార్ పట్టీలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పదోన్నతి పొందిన హెడ్‌కానిస్టేబుళ్లు బాధ్యతగా విధులు నిర్వహించాలని, క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, ఆర్ఐలు సంతోష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఏఎమ్మార్పీ డీఈగా మహేష్‌కుమార్



నల్లగొండ, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్ట్ (ఏఎమ్మార్పీ) ఇరిగేషన్ డివిజన్-6 డీఈగా ఎన్.మహేష్‌కుమార్ శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. గతంలో పెండ్లిపాకల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేసిన ఆయన పదోన్నతిపై డీఈగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

అభిప్రాయాలు తీసుకోకుండా భూసేకరణ తగదు

నల్లగొండ రూరల్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): రైతుల అభిప్రాయాలు తీసుకోకుండా, గ్రామ సభలు నిర్వహించకుండా భూసేకరణ ఎలా చేస్తారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య ప్రశ్నించారు. శుక్రవారం స్థానిక దొడ్డికొమరయ్య భవనంలో జరిగిన సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. బలవంతంగా భూములను తీసుకోవాలని ప్రయత్నం చేస్తే రైతుల నుంచి ప్రతిఘటనలు తప్పవని, ఇప్పటికైన స్పష్టమైన విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేవలం కొద్దిమంది పెద్దల కోసం సామాన్య, చిన్న రైతుల జీవితాలను దెబ్బతీసే వైఖరిని మానుకోవాలని, అందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బొజ్జ వెంకన్న, సరోజ, మారయ్య, రాములు, తదితరులు పాల్గొన్నారు.

దసరా నుంచి ఫ్లైఓవర్ నిర్మాణ పనులు

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మంత్రి వెంకట్‌రెడ్డికి ఫ్లైఓవర్ వివరాలను వివరిస్తున్న అధికారులు, చిత్రంలో బీఎల్ఆర్

మిర్యాలగూడ, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): మిర్యాలగూడ పట్టణంలోని నందిపాడు చౌరస్తా వద్ద అద్దంకి-నార్కట్‌పల్లి రహదారిపై నిర్మించనున్న ఫ్లైఓవర్ పనులను దసరా నుంచి ప్రారంభించనున్నట్టు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు. హైదరాబాద్ క్యాంప్ కార్యాలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శుక్రవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే బీఎల్ఆర్ పాల్గొన్నారు. నందిపాడు చౌరస్తా వద్ద నిర్మించనున్న ఫ్లైఓవర్ పనులకు సన్నాహాలు పూర్తిచేసినట్టు అధికారులు మంత్రికి వివరించారని తెలిపారు. దీంతో యుద్ధప్రాతిపదికన పనులు పూర్తిచేయాలని, విజయదశమి రోజున పనులు ప్రారంభించాలని మంత్రి ఆదేశించినట్లు ఎమ్మెల్యే బీఎల్ఆర్ తెలిపారు.

కళ్ల రక్షణకు జాగ్రత్తలు తీసుకోవాలి

డీఎంహెచ్‌వో శ్రీనివాస్



వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో శ్రీనివాస్

మర్రిగూడ, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): కళ్ల రక్షణకు జాగ్రత్తలు తీసుకోవాలని డీంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్వస్థ్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ ద్వారా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన తనిఖీచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కిడ్నీ, డయాలసిస్ రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరాతీశారు. మొత్తం 358 మందికి కంటి పరీక్షలు చేసి 250 మందికి శుక్లాలు ఉన్నట్టు వైద్యులు గుర్తించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీంహెచ్‌వో కల్యాణ్ చక్రవర్తి, సూపరింటెండెంట్ శంకర్ నాయక్, పీహెచ్‌సీ వైద్యాధికారి శాలిని, దీపక్, తదితరులు పాల్గొన్నారు.

భగవంతుడి నామస్మరణతో మానసిక వికాసం

రామగిరి, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): భగవంతుడి నామస్మరణతో మానసిక వికాసం కలుగుతుందని విశ్వ హిందూ పరిషత్ మాతృశక్తి ప్రాంత దుర్గావాహిని సంయోజక్ వాణి సక్కుబాయి అన్నారు. శుక్రవారం విశ్వ హిందూ పరిషత్ మాతృశక్తి దుర్గావాహిని ఆధ్వర్యంలో పట్టణంలో నిర్వహించిన దుర్గాష్టమి మహోత్సవాల్లో ఆమె మాట్లాడారు. ఆర్ఎస్ఎస్ ఏర్పడి దసరా నాటికి వందేళ్లు పూర్తవుతుందన్నారు. దేశం ధర్మం కోసం ఏర్పడిన ఆర్ఎస్ఎస్ ఎంతోమంది స్వయం సేవకులను తయారు చేసిందన్నారు. ఈ వందేళ్లలో ఎంతోమంది ప్రాణాలు పోగొట్టుకున్నారని, వారిని స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కనుమరుగవుతున్న హిందూ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మన చుట్టూ ఉండే ప్రకృతిని కాపాడితే భవిష్యత్ తరాలకు మంచి జీవితాన్ని ఇచ్చినవారమవుతామని అన్నారు. కార్యక్రమంలో గైనకాలజిస్ట్ కట్ట జ్యోతి, విభాగ్ సంయోజిక బద్దె సత్యవతి, గంజి కల్పన, గుర్రం ధనలక్ష్మి, నిర్మల, పూర్ణకాళి కావ్య, రాయల కృష్ణయ్య, చిలుకూరి గోవర్ధన్, జూకూరి సంపత్‌వర్మ, పచ్చల వంశీ, తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల వేతనాలు చెల్లించాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నాలో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ

నల్లగొండ(కలెక్టరేట్), సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సమ్మె నిర్వహిస్తామని హెచ్చరించారు. శుక్రవారం కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. పండుగలు వస్తున్నాయని, ఇప్పటికే మూడు నెలల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, అక్టోబరు నెల కూడా వస్తోందని, వెంటనే ప్రభుత్వం వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వస్తే కార్మికుల వేతనాలు పెంచుతామని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేస్తామని గతంలో కాంగ్రెస్ నాయకులు హామీలు ఇచ్చి విస్మరించారని, పోరాడితేనే పెండింగ్ వేతనాలు ఇచ్చే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. దసరా, దీపావళి పండుగకు కార్మిక కుటుంబాలు పస్తులతో ఉండాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. సెలవుల పేరుతో కోత పెట్టకుండా పూర్తిస్థాయి వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న డీపీవో వెంకయ్య అక్కడికి చేరుకొని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, అంజయ్య, పగిడిమరి సర్వయ్య, ఎండి.జహీర్, అరుణ, సైదులు, జానయ్య, నరసయ్య, అలివేలు, సైదులు, యాదయ్య, పాల్గొన్నారు.

ఎల్‌వోసీ చెక్కు అందజేత

హాలియా, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): అనుముల మండలం శ్రీనాధపురం గ్రామానికి చెందిన పాల్వాయి రవికి ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి శుక్రవారం తన కార్యాలయంలో రూ.2లక్షల ఎల్‌వోసీ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. విషయాన్ని నాయకులు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లడంతో సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.2లక్షల ఎల్‌వోసీ చెక్కును ఆయన అందజేశారు.

పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : కమిషనర్

మిర్యాలగూడటౌన్, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): భారీ వర్షాల నేపథ్యంలో పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్ కోరారు. పట్టణంలోని పలు కాలనీల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాల ప్రజలకు ముందస్తు అవగాహన కల్పించామని, వరదనీరు సవ్యంగా పారేలా చర్యలు తీసుకున్నామన్నారు. శిథిలావస్థకు చేరిన ఇళ్లల్లో ఉండరాదని, విద్యుత్ స్తంభాలు, చెట్ల కిందకు చేరవద్దని సూచించారు.

పేదల సొంతింటి కల నెరవేర్చడం అదృష్టం

● ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



కొర్రతండాలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): పేదలకు సొంతింటి కల నెరవేర్చే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. దేవరకొండ మండలం కొర్రతండాలో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం చేసి మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు తెలిపారు. దేవరకొండ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశం చేస్తుంటే ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాజకీయ ప్రమేయం లేకుండా కమీషన్లకు తావులేకుండా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇళ్లు మంజూరు చేయడంలో విఫలమైందన్నారు. ప్రజాపాలనలో అర్హులైన పేదలందరికీ ఇళ్లు కట్టిస్తున్నామని అన్నారు. అనంతరం నూతనంగా గృహప్రవేశం చే సుకున్న ఇంటి యజమాని గీతసురేష్ దంపతులకు ఎమ్మెల్యే బాలునాయక్ నూతన వస్త్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణారెడ్డి, తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీవో డానియెల్, మార్కెట్ కమి టీ చైర్‌పర్సన్ జమునమాధవరెడ్డి, నాయకులు హనుమంతు వెంకటేష్‌గౌడ్, జాన్‌యాదవ్, మారేపాకల సురేష్‌గౌడ్, ఆలంపల్లి నర్సింహ, కొర్ర గౌతమిరాంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఉజ్వల భవిష్యత్తు కోసం కృషి చేయాలి

చింతపల్లి, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): విద్యార్థులందరూ ఉజ్వల భవిష్యత్తు కోసం కృషి చేయాలని ప్రిన్సిపాల్ ధన్‌రాజు తెలిపారు. చింతపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల ఉన్నత శిఖరాలకు అధిరోహించేందుకు ప్రభుత్వం అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.

పరిశుభ్రమైన సాగర్‌గా తీర్చిదిద్దాలి

నాగార్జునసాగర్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్‌ను పరిశుభ్రమైన సాగర్‌గా తీర్చిదిద్దాలని బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ హీరేకార్ రమేష్‌జీ అన్నారు. నల్లగొండలో శుక్రవారం కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ నారాయణ అమిత్‌లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగర్‌లోని పలు కాలనీల్లో అంతర్గత రోడ్ల వెంట పిచ్చి మొక్కలు పెరిగాయని అన్నారు. పారిశుధ్య చర్యలు చేపట్టకపోవడంతో చెత్త కుప్పలు పేరుకుపోయి దోమలు ప్రబలి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రపంచ పర్యాటక కేంద్రమైన సాగర్‌కు దేశ, విదేశాల నుంచి పర్యాటకులు వస్తుంటారని, పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతో ఇబ్బందులు పడుతున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. కలెక్టర్ ఒకసారి సాగర్‌ను సందర్శించి పారిశుధ్య చర్యలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

వేములపల్లి, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లోని ఖాతాదారులకు సేవలను అందించేందుకు ఏర్పాటు చేస్తున్న పేపాయింట్ కేంద్రాల ద్వారా బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వేములపల్లి ఎస్‌బీఐ ఫీల్డ్ ఆఫీసర్ గన్నా వెంకటేష్ అన్నారు. మండలకేంద్రంలో ఎస్‌బీఐ సీఎస్‌పీ పాయింట్‌ను పేపాయింట్ జిల్లా మేనేజర్ తునుకు నరేష్‌తో కలిసి శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ బ్యాంకుకు వచ్చి కష్టమర్లు తమ సమయాన్ని వృథా చేసుకోకుండా ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సెంటర్ల ద్వారా ఖాతాదారులు రూ.30వేల వరకు విత్‌డ్రా చేసుకోవడంతో పాటు జమ చేసుకునేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ సేవలను మహిళా సంఘం సభ్యులు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఈ పాయింట్ల ద్వారా నూతన ఖాతాలను సైతం పొందవచ్చని అన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జడ రాములుయాదవ్, సీసీగోపి, సుధాకర్‌రెడ్డి, ఖాతాదారులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

మాడ్గులపల్లి, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటిస్తే ప్రమాదాలను అరికట్టవచ్చని ఎస్ఐ కృష్ణయ్య అన్నారు. ఎస్పీ శరత్‌చంద్రపవార్ ఆదేశాల మేరకు త్రిబుల్ ఆర్ (రోడ్ సేఫ్టీ, రూల్స్ రెస్పాన్సిబిలిటీ) కార్యక్రమలో భాగంగా శుక్రవారం రాత్రి మండలంలోని కుక్కడం గ్రామంలో ప్రజలకు రోడ్డు భద్రత నియమాలతో పాటు, మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు తదితర అంశాలపై వివరించారు. ఒక సీసీ కెమెరా వంద పోలీసులతో సమానమని, దొంగతనాలు, ఇతర నేరాలను అరికట్టేందుకుగాను ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, జమీందార్ శ్రీనివాస్, రైటర్ శ్రీనివాస్‌నాయక్, ప్రజలు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి: ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్ఐ అజ్మీరా రమేష్ తెలిపారు. మండలంలోని చెన్నారం గేటు వద్ద గల మూలమలుపు రోడ్డు పక్కన గల పిచ్చి చెట్లను ఎక్స్‌కవేటర్ సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ దసరా సందర్భంగా వాహనాల రద్దీ తీవ్రంగా ఉంటుందని, అందులో భాగగా పిచ్చి మొక్కలను తొలగిస్తున్నట్లు తెలిపారు. వాహనదారులు నిబంధనలు పాటించాలని, లేని పక్షంలో చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

క్షణక్షణం భయం..భయం..

● శిథిలావస్థలో ప్రభుత్వ బాలుర కళాశాల భవనం
● వర్షాలకు పెచ్చులూడుతున్న ప్రిన్సిపాల్ గది
● నూతన భవనం నిర్మించాలని డిమాండ్



పెచ్చులూడుతున్న ప్రిన్సిపాల్ గది



శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల భవనం

దేవరకొండ, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): దేవరకొండ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల భవనం శిథిలావస్థకు చేరుకుంది. ఇటీవల కురుస్తున్న వర్షాలకు ప్రిన్సిపాల్ గది పైపెచ్చులు ఊడిపడుతుండటంతో భయాందోళన చెందుతున్నారు. ప్రిన్సిపల్ గదిలో కూర్చోవాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. 50సంవత్సరాల క్రితం దేవరకొండ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల భవనాన్ని నిర్మించారు. ప్రస్తుతం భవనం శిథిలావస్థకు చేరుకుంది. నూతనంగా నిర్మించిన భవనంలో విద్యార్థులు చ దువుతున్నా ప్రిన్సిపాల్ గది పాత భవనం కావడంతో శిథిలావస్థకు చేరుకుంది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ, ద్వితీయ సంవత్సరానికి 265మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. 15 మందికి పైగా అధ్యాపకులు, సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ప్రిన్సిపాల్ గది పెచ్చులు ఊడిపడుతుండటంతో ఆ గదిలో కూర్చోవాలంటేనే భయపడే పరిస్థితి నెలకొందని ప్రిన్సిపాల్‌తోపాటు అధ్యాపకులు పేర్కొంటున్నారు. పలు పర్యాయాలు ఇంటర్‌బోర్డు అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు వారు తెలిపారు. నిధులు కేటాయించి నూతన భవనాన్ని నిర్మించాలని అధ్యాపకులతో పాటు ప్రి న్సిపాల్ రమేష్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

నూతన భవనం నిర్మించాలి

1947లో నిర్మించిన అప్పటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనం ప్రస్తుతం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రాంగణంలోనే ఉంది. అప్పట్లో కేంద్ర మాజీ మంత్రి ఎస్.జైపాల్‌రెడ్డి ఆ పాఠశాలలోనే 10వ తరగతి వరకు విద్యనభ్యసించారు. ఆ భవనాన్ని శిథిలావస్థకు చేరింది. శిథిలావస్థకు చేరిన భవనంలోకి విద్యార్థులతో పాటు స్థానికులు వెళ్లి తరచుగా తలదాచుకుంటున్నారు. ఏక్షణంలోనైనా కూలే పరిస్థితిలో ఆ భవనం ఉంది. ఉన్నతాధికారులు స్పందించి ముందస్తుగా ఆ భవనాన్ని కూల్చివేసి నూతన భవనాన్ని నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు స్థానికులు కోరుతున్నారు.

బురదమయంగా రహదారులు



ఉమ్మాపురం నుంచి సాయిరెడ్డిగూడెం వెళ్లే రహదారి ఇలా

చింతపల్లి, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): చింతపల్లి మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రహదారులు కురుస్తున్న వర్షాలకు బురదమయంగా మారాయి. నిత్యం వాహనదారులు రహదారి గుండా వెళ్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా ఉమ్మాపురం నుంచి సాయిరెడ్డిగూడెంకు, తక్కళ్లపల్లి నుంచి ఉమ్మాపురం, కుర్మపల్లి, వింజమూర్, బద్దవారిగూడెంతో పాటు, బట్టుగూడెం నుంచి వింజమూర్, గొడకొండ్ల నుంచి పోలేపల్లిరాంనగర్‌తో పాటు గ్రామాలకు వెళ్లే రహదారులు పూర్తిగా బురదమయంగా మారి చిత్తడిగా తయారయ్యాయి. ద్విచక్రవాహనదారులు రాత్రి వేళ్లలో ప్రయాణిస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రభుత్వాలు మారినా అధికారులు మారినప్పటికి గ్రామాలకు వెళ్లే రహదారుల నిర్మాణ పనులు మాత్రం చేపట్టడం లేదు. బీటీ రహదారులుగా మార్చాలని అధికారులను కోరుతున్నా ఎలాంటి ఫలితం లేకుండా పోయిందని ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి బీటీ రహదారుల కల్పనకు కృషి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

మహిళా చైతన్యానికి ప్రతీక వీరనారి ఐలమ్మ

● ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, బాలునాయక్



ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్



దేవరకొండ: చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

మిర్యాలగూడ, దేవరకొండ, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): మహిళా చైతన్యానికి ప్రతీక వీరనారి చాకలి ఐలమ్మ అని ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, నేనావత్ బాలునాయక్ అన్నారు. ఐలమ్మ జయంతి సందర్భంగా శుక్రవారం మిర్యాలగూడ, దేవరకొండ నియోజకవర్గాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో వారు పాల్గొని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజాకార్ల అకృత్యాలకు, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పోరాడిన వీరనారి ఐలమ్మ అని కొనియాడారు. నిజాం నవాబులకు వ్యతిరేకంగా పోరాడి పేదల భూముల పరిరక్షణ కోసం కృషి చేసిందని గుర్తు చేశారు. మహిళలు ఐలమ్మను ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు.

● దేవరకొండలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్యే బాలునాయక్, రజకసంఘం నేతలు, బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చాకలి ఐలమ్మను మహిళలు ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని అన్నారు. దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

చింతపల్లి: చాకలి ఐలమ్మ పేదల సంక్షేమానికి చేసిన సేవలు అమోఘమని ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. చింతపల్లి మండలంలోని ఘడియాగౌరారం గ్రామంలో ఐలమ్మ ఏర్పాటు చేసిన ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ దొంతం అలివేలుసంజీవరెడ్డి, ఎంపీడీవో సుజాత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణ్, నాయకులు ముచ్చర్ల యాదగిరి, ఎరుకుల వెంకటయ్యగౌడ్, గోవర్ధన్, భాస్కర్ పాల్గొన్నారు.



హాలియా: ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఐలమ్మ రజక సేవా సంఘం నాయకులు

● హాలియా బస్టాండ్ వద్ద అమరవీరుల స్థూపం వద్ద ఐలమ్మకు రజక సేవా సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో నారాయణదాసు అంజయ్య, వట్టికోట శ్రీను, జూపల్లి నాగరాజు, దామెర్ల శ్రీను, ఖమ్మంపాటి కోటేష్, అనుముల శ్రీను, చంద్రం, ప్రకాష్, వెంకటయ్య పాల్గొన్నారు.

ల్యాండ్రీ షాపు వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు రెబెల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు అనుముల దుర్గయ్య, నాయకులు దుండిగల శ్రీను, అనుముల అనిల్‌కుమార్, శ్రీనివాస్, సైదులు, శంకర్, లక్ష్మయ్య, ఈదమ్మ, గౌరమ్మ పాల్గొన్నారు.

● నాగార్జునసాగర్‌లో పట్టణ రజక సంఘం అధ్యక్షుడు భూషరాజుల కృష్ణయ్య ఆధ్వర్యంలో కార్యదర్శి ఊర శ్రీనివాస్ అధ్యక్షతన ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు జంగయ్య, దుర్గయ్య, వెంకటేశ్వర్లు, వేణు, సత్యం, హీరేకార్ రమేష్‌జీ, చంద్రమౌళి, జానకిరెడ్డి, రాము, దుర్గేష్ పాల్గొన్నారు.

● మిర్యాలగూడ టౌన్: మిర్యాలగూడ పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆధ్వర్యంలో నాయకులు నివాళులర్పించారు. బీసీ జేఏసీ నేత మురళీయాదవ్, నాయకులు బంటు వెంకటేశ్వర్లు తదితరులు ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పించారు.

● బీజేపీ ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాధినేని శ్రీనివాసరావు, సజ్జల నాగిరెడ్డి, హన్మంతరెడ్డి, వీటీయాదవ్ పాల్గొన్నారు. టీడీపీ పట్టణ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్, మండల అధ్యక్షుడు చిలకల వెంకన్న, నాయకులు నూకపండు కాశయ్య, కాంతాచారి, లింగానాయక్ ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేశారు.

● పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ పార్టీ చాకలి ఐలమ్మను నిర్లక్ష్యం చేసిందని కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి నీరుకంటి నారాయణ అన్నారు. ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఐలమ్మ సేవలను గుర్తించి ఆమె కుటుంబానికి తగిన ప్రాధాన్యతనిచ్చిందన్నారు. రాష్ట్ర రాజధానిలోని మహిళా యూనివర్సిటీకి ఐలమ్మ పేరు పెట్టడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. ఐలమ్మ కూతురు శ్వేతను రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలుగా నియమించిందని గుర్తు చేశారు. హ్యాండ్లూమ్ టెక్నాలజీకి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును, తన గొంతుతో సమాజంలో సామాజిక చైతన్యం తీసుకువచ్చిన గద్దర్‌కు అరుదైన గౌరవం ఇచ్చిన ఘనత రేవంత్ సర్కార్‌దేనన్నారు. గద్దర్ పేరున సినీ అవార్డులు అందజేసిందన్నారు. సమావేశంలో కుప్పాల సుబ్బారావు, పసుపులేటి శివ, వీరన్న పాల్గొన్నారు.

తండాల అభివృద్ధి కోసమే 'ఆది కర్మయోగి అభియాన్'



పెద్దవూర: నీమానాయక్‌తండాలోఅవగాహన కల్పిస్తున్న ఛత్రునాయక్

పెద్దవూర, అడవిదేవులపల్లి, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): గిరిజన తండాల అభివృద్ధి కోసం కేంద్రప్రభుత్వం ఆది కర్మయోగి అభియాన్ పథకం ప్రవేశపెట్టిందని గిరిజన సంక్షేమశాఖ అభివృద్ధి అధికారి ముడావత్ ఛత్రునాయక్, అడవిదేవులపల్లి ఎంపీడీవో ఎంపీడీవో మాతంగి రమేష్ అన్నారు. పెద్దవూర మండలంలోని నీమానాయక్‌తండాలో శుక్రవారం గిరిజనులకు ఆదికర్మయోగి అభియాన్ పథకంపై అవగాహన కల్పించారు. ఈ పథకం ద్వారా వచ్చే ఐదేళ్లలో గిరిజన ప్రాంతాల్లో అనేక కార్యక్రమాలను చేపట్టి అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. గిరిజన ప్రజల జీవన ప్రమాణాల నైపుణ్యాల పెంపు, తండాల అభివృద్ధికి ఈ పథకం ఎంతో దోహదపడుతుందన్నారు. గిరిజనులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీవో మంగతాయారు, ఏపీఎం రాందాస్‌నాయక్, ట్రైనర్లు కొల్లు బాలకృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ఆశాలు, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

● అడవిదేవులపల్లిలోని రైతువేదికలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో మాతంగి రమేష్ ఆదికర్మయోగి అభియాన్ పథకం గురించి వివరించారు. గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులను కల్పించి గణనీయమైన మార్పు కోసం కేంద్రప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించిందని అన్నారు. పలుశాఖల సమన్వయంతో గిరిజన ప్రాంతాల్లో అవసరమైన పనులను గుర్తించి తగిన ప్రతిపాదనలు పంపాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో మోసిన్‌బిన్‌అహ్మద్, ఎంఈవో వరలక్ష్మీ, నాగరాణి, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మీ అవతారంలో అమ్మవారు

వేములపల్లి, హాలియా, దేవరకొండ, చింతపల్లి, తిరుమలగిరి(సాగర్), సెప్టెంబరు26(ఆంధ్రజ్యోతి): దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం దుర్గామాత అమ్మవారు శ్రీలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. దీంతో ఆయా గ్రామాల్లో మండపాల వద్ద అమ్మవారిని నోట్లతో ప్రత్యేకంగా అలంకరించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

● హాలియా మునిసిపాలిటీ బస్టాండ్ వద్ద ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారు లక్ష్మీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి దంపతులు అమ్మవారి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ కమిటీ చవ్వాకుల రాజు, వడ్డె సతీష్‌రెడ్డి, గడ్డం సోము, ఎల్లయ్య, సైదులు, బాలకృష్ణ, నవీన్, క్రాంతి, చారి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

● దేవరకొండలోని వాసవీకన్యకాపరమేశ్వరి దేవాలయంలో వాసవీ మాతను ధనలక్ష్మి అవతారంలో కరెన్సీ నోట్లతో తీర్చిదిద్దారు. అనంతరం ఆలయకమిటీ నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు ఉత్సవాలలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. మార్కండేయస్వామి దేవాలయంలో దుర్గామాతకు ఎమ్మెల్యే బాలునాయక్ పూజలు చేశారు.

● చింతపల్లి మండలంలోని పలు గ్రామాల్లో భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. తక్కళ్లపల్లి గ్రామంలో జై భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దుర్గామాతకు నవకలశాభిషేకంతో పాటు పంచమృతాభిషేకం భక్తిశ్రద్ధలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ముద్దంరవీందర్ గౌడ్, శిరసవాడ జగన్ శివలీల దంపతులు, పోతగోని రామస్వామి, అర్చకుడు వైద్యుల రవీంద్రనాథ్‌శర్మ పాల్గొన్నారు.

● తిరుమలగిరి(సాగర్) మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో ప్రతిష్ఠించిన దుర్గామాత విగ్రహాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలకేంద్రంలో గ్రేట్ వే స్కూల్ సమీపంలో గల దుర్గామాత విగ్రహం వద్ద ఆలయ అర్చకులు చిలకమర్రి మురళీధరచార్యులు హరిప్రియ దంపతులతో ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో శాగం నాసర్‌రెడ్డి, కీర్తి, వెన్నపూసల శ్రీనివాస్‌రెడ్డి, పుష్ప, చవ్వా శ్రీనివాస్‌రెడ్డి, సంధ్య, మంగమ్మ, రమణ, సుమతి, సునీత, హేమలత, శ్రీలత, మాధవి, జ్యోతి, కమిటీ సభ్యులు గోపికృష్ణ, గోపినాద్, ప్రశాంత్, నితిన్, సందీప్, చెన్నకేశరెడ్డి, కార్తీక్ ఉన్నారు.



హాలియా: అమ్మవారి వద్ద పూజలు నిర్వహిస్తున్న భక్తులు



దేవరకొండ: వాసవీకన్యకాపరమేశ్వరి దేవాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



చింతపల్లి: తక్కళ్లపల్లిలో దుర్గామాత వద్ద పూజలు చేస్తున్న భక్తులు

ప్రగతి ఫలాలు అందే వేళ

(5వ పేజీ తరువాయి)

లేకుండానే లబ్ధిదారులను లక్కీడ్రా ద్వారా ఎంపికచేశారు. అయితే ప్రభుత్వం మారడంతో ఇల్లు దక్కుతుందో లేదోనని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేశారు. అయితే వారి అనుమానాలను పటాపంచలు చేస్తూ మంత్రి వెంకట్‌రెడ్డి పాత లబ్ధిదారులకే ఇళ్లు ఇవ్వాలని సూచించడంతో ప్రస్తుతం వారికే కేటాయించారు. దీంతో 27న జరిగే కార్యక్రమంలో ఇళ్ల లబ్ధిదారులకు మంత్రి పట్టాలు అందజేయనున్నారు.

నల్లగొండలో ఏటీసీ ప్రారంభోత్సవం

విద్యార్థులకు తక్షణ ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ఏకైక లక్ష్యంగా టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ (టీటీఎల్)తో కలిసి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లలో భాగంగా నల్లగొండలో ఐటీఐ ప్రాంగణంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. దీన్ని మంత్రి వెంకట్‌రెడ్డి ప్రారంభించనున్నారు. దీంతో పాటు ఉమ్మడి జిల్లాలో నల్లగొండ (గర్ల్స్), అనుముల, డిండి, హుజూర్‌నగర్, ఆలేరు, భువనగిరిలో వీటిని నిర్మిస్తున్నారు. అత్యాధునిక ల్యాబ్‌లు, కంప్యూటర్లు, వర్క్‌షాపులు, సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ, ఇతర సామగ్రి, బోధనోపకరణాలు ఇప్పటికే అందుబాటులోకి వచ్చాయి. ఇక్కడ శిక్షణ పూర్తయ్యాక టీటీఎల్ సహా అరబ్ దేశాలు, దేశీయ ఐటీ, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ కంపెనీల్లో తక్షణ ఉద్యోగావకాశాలు కల్పించడం కూడా ఏటీసీ బాధ్యత. దీంతో ఏటీసీలకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యం పెరిగింది. ఒక్కో ఏటీసీని రూ.34కోట్ల నిధులతో నిర్మించారు. ఈ ఏటీసీల నిర్వహణను 10 ఏళ్లపాటు టీటీఎల్ సంస్థ నిర్వహించనుంది. ఏటీసీల ఏర్పాటులో టీటీఎల్ సంస్థ 86.74శాతం వ్యయం భరిస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం 13.26శాతం భరిస్తోంది. ఏటీసీలో ఆరు దీర్ఘకాలిక కోర్సులను ప్రవేశపెట్టగా, అందులో మూడు కోర్సులు ఏడాది కాలవ్యవధి ఉంటే, మరో మూడు కోర్సులు రెండేళ్ల కాలవ్యవధిలో పూర్తవుతాయి. ఈ ఏటీసీలో ఆరు కోర్సుల్లో కలిసి ఒక్కో ఏడాది 122 మంది విద్యార్థులకు శిక్షణ అందుతుంది. అడ్వాన్స్‌డ్ సీఎన్ సీ మెషినింగ్ టెక్నీషియన్ 24సీట్లు, ఆర్టిఫీషియన్ యూజింగ్ అడ్వాన్స్‌డ్ టూల్స్ 10సీట్లు, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైర్ (మెకానికల్)కోర్సులో 24సీట్లు, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ డిజిటల్ మాన్యుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్ 24 సీట్లు, మెకానికల్ ఎలక్ట్రికల్ వెహికల్ 24 సీట్లు, మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ 20సీట్లు ఏటీసీలో అందుబాటులోకి వచ్చాయి.

నేడు మంత్రి వెంకట్‌రెడ్డి పర్యటన

రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి 27న నల్లగొండ నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఉదయం 9 గంటల నుంచి నల్లగొండలోని క్యాంప్ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 10 గంటలకు ఆచార్య కొం డా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తారు. 11 గంటలకు పట్టణంలోని ఐటీఐ సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఏటీసీ సెంటర్‌ను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 12.30గంటలకు మండల పరిధిలోని అన్నారెడ్డిగూడెంకు చెందిన లబ్ధిదారులకు డబుల్‌బెడ్‌రూం ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తారు. మధ్యాహ్నం 1.30గంటలకు కనగల్ మండలం తేలకంటిగూడెంలో ఇందిరమ్మ ఇళ్ల సామూహిక గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందజేస్తారు. కాగా, తేలకంటిగూడెంలో శుక్రవారం ఏర్పాట్లను కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ జడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి పిలుపునిచ్చారు.

సినిమా గైడ్ : మిర్యాలగూడ: శ్రీనివాస : ఓజీ, వెంకటేశ్వర: మిరాయ్, రాఘవ: ఓజీ, విక్రోస్: ఓజీ, కిష్కింధపురి, మిరాయ్, దక్ష, భద్రకాళి, దేవరకొండ : మనోజ్ : లిటిల్ హర్ట్స్, మైత్రి వెంకటేశ్వర : మిరాయ్